# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక



Visit TFAS Home Page http://www.tfas.net November – December 2006


Telugu Fine Arts Society (TFAS)
c/o, Satya Nemana
32 Orchard Avenue West
Holmdel, NJ 07733


PRSRT STD
US Postage PAID
Permit# 1766

[redacted]

Return Service Requested

# Booming Investments!!

# Hyderabad Properties!

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors**, promoted by **NRIs from USA**, has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad properties**

## *Hyderabad: The Most happening metropolis in India*

1. Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam etc., are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.
2. Here comes the Fab City & many others in IT, BPO, Education and Research.
3. The Wall Street Journal (The most prestegious business news daily in the world) identified *Hyderabad as the city to grow.*
4. Home for ISB, IIIT, JNIDB, Dr. Reddy Labs,Bio-Technology Park etc.

## Invest in Hyderabad and get Profited !!!

*Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse **www. lakshmirealtors.com** and click on the "plots near Shamshabad" for full information

***Maintanance of Properties in Hyderabad**: We do rent out, collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **We protect your properties!**

***Correspond:***
**buy_sell@lakshmirealtors.com**

**Lakshmi Realtors**

*India:* 8-3-945/A/12 Nagarjuna Nagar,
Ameerpet, Hyderabad - 73, A.P., India
Tel: 1-248-432-1850 (VOIP)
or 011-91-40-66615573 /72

*USA:* 32969 Hamilton CT # G 100,
Farmington Hills, MI - 48334.
Tel: 1-248-324-0656.
or 011-91-40-66615573 /72

**Our website: www.lakshmirealtors.com**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 23 సంచిక : 6

నవంబరు - డిసెంబరు 2006



**Board of Trustees 2006 & 2007**

**President**
*Ramakrishna Eleswarapu*
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
*V. Kumar Utukuri*
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
*Rohinikumar Vemula*
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
*Premanand Nandiwada*
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
*Satya Nemana*
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
*Anantha Sudhaker Uppala*
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Pathanjali Kadiyala*
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor:** **Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: Murty Bhavaraju, 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri


## మా మాట

ఇది 2006 లో వస్తున్న చివరి సంచిక. ఈ ఏడాది మన తెలుగు జ్యోతి "ఎడ్వటైజర్స్" కొంత మంది తమ పేజీ లో చాల భాగం తిరిగి మనకే "మీరేమైనా అచ్చువేసుకోండని" ఉదారంగా ఇచ్చేసేరు. వారందరికి సంపాదకీయ వర్గం తరపున మరొక్కసారి కృతజ్ఞతాభినందనలు. వీళ్ళ ఔదార్యాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనదందరిదీనూ. తెలుగు కళా సమితి అంటే కార్యవర్గం వారు కిందా మీదా పడి చేసే ఫంక్షన్లూ, సంపాదకుడు అవస్థలుపడి అచ్చువేయించే పుస్తకం తెలుగుజ్యోతి అన్న "డెఫనిషన్"ని తిరిగి రిడిఫైన్ చెయ్యాలి మనమందరం. ఏడాది పొడువునా మనం జరుపుకునే వేడుకల్లో, సంబరాల్లో పాల్గొనే సభ్యుల శాతం చాలా తక్కువ కదా, అంచేత ఈ తెలుగు జ్యోతే మన వాయిస్సూ, మన ఫేసూ. ఈపత్రిక ఒక పడవ, సంపాదకీయవర్గం దాన్ని నడిపేవాళ్ళూ, తెడ్లూ అయితే, దానిలోకి సరుకు ఎక్కించే వాళ్ళు, దింపుకునేవాళ్ళు కావాలి. వాళ్ళెవరో కాదు మీరే.

మీరందరూ కాస్తా టైము తీసుకుని మన పత్రిక చదవండి, చదివించండి, మంచిచెడ్డలని చర్చించండి, ముఖ్యంగా మీ అభిప్రాయలని ఎడిటర్ గారికి వ్రాయండి. తెలుగుజ్యోతి మనందరిదీనూ అన్న మాట మర్చిపోకండేం. మీస్నేహితుల్లో ఎవరైనా రచయితలుంటే, "మా తెలుగుజ్యోతికి ఏవైనా రాయ కూడదటోయ్" అని చనువుగా అడగండి.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From the President | 5 |
| New advertisement rates from Jan 1 | 5 |
| Fall -- నారాయణ స్వామి | 7 |
| సంక్షిప్త రామాయణం - కందర్ప రామకృష్ణ - | 9 |
| దొరసాని - శ్యామల దశిక | 11 |
| Sankranthi Function Flyer | 13 |
| మెఋపులు -- వేమూరి వేంకట రామనాధం | 15 |
| స్వానుభవ పాఠాలు - మోహన్ వల్లభజోస్యుల | 19 |
| మార్పు - రాధిక నోరి | 22 |
| ఇదిమాకథ - కొమరవోలు సరోజ | 28 |
| రైలుప్రయాణంలో - వైదేహి శశిధర్ | 30 |
| అర్చన - రాళ్ళబండి పార్వతి - | 32 |
| ఈతిబాధలులేని... - గవరసాన సత్యనారాయణ | 33 |
| లీలాసంస్కృతి - సాయిలక్ష్మి - | 36 |


**ముఖచిత్రం: వటపత్రసాయికి వరహాలలాలి... తురగాచలం**

అంతేకాదు మీరందరూ "ఇన్ఫర్మేషన్" ఖజానాలు - ఆధనాన్ని తీసి అందరికీ పంచండి. అది అక్షయపాత్ర తీసినకోద్దీ వస్తూనే వుంటుంది మరి. ఇలా నేనన్నానని ఘట్టిగా అనకండే ... ఒక్కోసారి ఇంగ్లీషులో కూడా రాసెయ్యొచ్చు. ఫైనల్ గా నేచెప్పోచ్చే దేమిటంటే .... ఇది మామాట కాదు మనందరీ మాటానూ.

\- కాశీనాధుని రాధ


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December. NEW RATES EFFECTIVE JANUARY 2007.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

## Vishali Nandiwada, D.M.D
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

*************************************************************

## Lakshmi Nandiwada, M.D., F.A.A.P
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

*************************************************************

## Prem A. Nandiwada M.D., M.S.
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

**FROM THE PRESIDENT ......**

Greetings to all the members and their families. On Oct 22nd we celebrated Deepavali that began with a very good program of entertainment by our amateur dancers and singers and ending with a concert by Varnam group which included the movie playback singer Usha. Over 500 people attended the event.

We honored Dr. Nori Dattatreyudu, world renowned Cancer specialist, medical researcher and educator for his commitment to social service activities. Dr. Nori was instrumental in the establishment of the Indo-American Cancer hospital and Research Center in Hyderabad that has brought the most advanced cancer care and treatment to the people of India. Dr. Nori in his remarks exhorted the audience to nurture the second generation of Telugus with love for the language and heritage of the Telugus. We once again thank Dr. Nori for consenting to join us at our Deepavali celebration.

On Oct 15th Kumari Smitha Madhav from India presented a scintillating dance and music performance at the temple in Bridgewater to raise funds for the Vegesna Foundation which runs a school for the handicapped children in Hyderabad. Though attendance was moderate, the audience were very impressed with her talent and were generous in their donations for a worthwhile cause.

Are there any marathon runners among us? Read the message below: "Dear Family and Friends: I am happy to write to you that I have completed the New York Marathon run (26.2 miles or 42.16 KM) last weekend (Nov 4). The official completion time is 5:29:36. This is my first marathon and I thought it would a good test for perseverance and endurance. I believe that it is also an exercise in the concept of 'mind over body'. I thought you might enjoy in joining me in the moment of moment of modest achievement. Best regards, Ram Kolluri." Well done, Ram - it is no modest achievement, it is a great achievement. Congratulations. Girija needs to be complimented too for letting you even attempt this feat.

On Nov 5, a well known member of TFAS, Mahesh Saladi, was presented with Nargis Dutt Memorial Award 2006 by the veteran movie actor and former Health Minister of India, Shri Shatrugan Sinha at a glittering event in Long Island.

We have our Sankranthi celebrations and talent competitions for children coming up on Jan 21, 2007 at the temple. The registration details are elsewhere in this edition of Telugu Jyothi.

We are happy to announce Dr. Yellapragada Subbarow Memorial Essay writing competition for high school students, Dr. Ramakrishna Seethala will be the coordinator and judge for this competition. Look for details in this edition. Please spread the word among the Telugu families and friends you know in the US and Canada.

We are also looking for volunteers and new talent for the UGADI celebration in April 2007. Please contact any of the trustees if you are interested.

\- Ramakrishna Eleswarapu

**New Telugu Jyothi Advertisement Rates**
**Effective January 1, 2007**

TFAS appreciates the support of advertisers to meet part of the expenses of Telugu Jyothi. The advertisement rates changed little since the beginning. Trustees approved the following new rates to become effective January 1, 2007.

**Annual Advertisement Rates:**

Half page inside: $200 (One issue: $50)
Half & Half inside (half page ad and sponsor half page for articles): $300
Full page inside: $400 (One issue: $100)
Full page inside front or back cover: $500
Full page outside back cover: 600

**Sponsorship without advertisement:**

Full page per year: $200
(Will include a note on top of page "This page is sponsored by ..... in honor of ..... )
Full magazine per issue: $600
(Acknowledgement on Telugu Jyothi front cover)

**DEEPAVALI 2006 INCOME AND EXPENSES**

| | |
|---|---|
| | **INCOME** |
| DONATIONS | $6,150 |
| NEW MEMBER SHIP | $1,925 |
| RECEIPT FROM COMMERICAL BOOTHS | $350 |
| TOTAL RECEIPTS (INCOME) | $8,425 |
| | **EXPENSES** |
| SCHOOL RENT | $2,304 |
| ASHIRWAD PALCE (CATERER) FOOD | $2,000 |
| JANITORIAL EXPENSES (TIPS) | $140 |
| SUPPLIES, PHOTO COPIES,TROPHIES | $800 |
| TOTAL EXPENSES | $5,244 |
| **SURPLUS** | **$3,181** |

**Thanks for sponsoring full page for a year in Telugu Jyothi with a contribution of $200:**

- ✓ Radha Narumanchi in honor Carnatic musicians.
- ✓ Vaidehi Sasidhar in memory of her grandmother Chepuri Saraswati Devi.
- ✓ Bharati Bhavaraju in memory of her parents Turaga Ramarao and Lalita.

**Thanks for sponsoring half page with their advertisement in Telugu Jyothi:**

- ✓ Venkaiah Dama
- ✓ Progressive Realty
- ✓ Pediatric & Adolescent Care Associates
- ✓ Livingston Pediatrics
- ✓ Immediate Care Psychiatric Center
- ✓ Cosmic Stone & Tile Outlet

**New Membership or renewals:** Please download the application form from www.tfas.net.
Please inform **address and telephone number changes** to membership@tfas.net to avoid TFAS paying postage for returned magazines with incorrect address.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

**THIS PAGE IS SPONSORED BY PROGRESSIVE REALTY PARTNERSHIP**

# PROGRESSIVE REALTY PARTNERSHIP

**Dr. H. S. Gopalaswamy**
**33 King Arthur Ct., New City, NY 10956**
**Phone: (845) 708-0011**

**Mr. Venkaiah Dama**
**143-02 45th Ave. Flushing, NY 11355**
**Phone: (718) 886-1034**

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years

# FALL

-- నారాయణ స్వామి

చెంపల మీద
ఈదురు గాలుల ముద్దులతో
సన్న సన్నగా కోస్తూ
ఆకురాలు కాలం వచ్చేసింది

కొండల తలల మీద
వృద్ధాప్యమై
అడవులని మండిస్తూ
ఆకురాలు కాలం వచ్చేసింది

మనకన్నా ముందే
త్వరత్వరగా ఇంటికి చేరిపోయే
సాయంత్రాల చలి చీకటి పిట్టలా
ఆకురాలుకాలం వచ్చేసింది

వణుకుతున్న
భూమి తల్లి  వంటి మీద
రంగు రంగుల దుప్పట్లు
దయ తో కప్పుతూ
ఆకురాలుకాలం వచ్చేసింది

మరణ శయ్యపై నున్న
సూర్యుడి
చిట్టచివరి ప్రేమలేఖై
ఆకురాలు కాలం
విషాదంగా తేలిపోతుంది

రెక్కల మీద ముత్యాలు
పొదుగుకుని
పక్షులు పాడే
సామూహిక వీడ్కోలు గీతమై
ఆకురాలు కాలం
గాద్గదికమౌతుంది

చిటారు కొమ్మ మీంచి
రాలిపోయే చిట్టచివరి ఆకుల
వెచ్చని ఊపిరిని
ఆకురాలు కాలం
ఆర్తిగా స్పృ శిస్తుంది

చిగుళ్ళని నెత్తురులో దాచుకున్న
మొండి చేతుల చెట్ల
ఆత్మ విశ్వాసాన్ని
ఆకురాలుకాలం
నిటారుగా నిలబెడుతుంది

**Aravind Doshi, M.D.**
(Gujarati & Hindi)

**Aparna Chandrasekaran, M.D.**
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center ▪ JFK Medical Center
Somerset Medical Center ▪ Muhlenberg Regional Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

## సంక్షిప్త గాయత్రీ రామాయణం

- కందర్ప రామకృష్ణ

తే. తనయు డాయెను రాముడు దశరథునకు
సమర రాముడు తాటకఁ సంహరించె
విజయ రాముడు శంభుని విల్లు విరిచి
తుదకు జనకజ సీతకు తాళి కట్టె

తే. వయసు పైబడ తలచెను రాజు యపుడు
రాజ్య పట్టము గట్టగ రాఘవునికి
నిలుప కేకయ వరమును నిక్కముగను
యేగె సౌమిత్రి సీతతో రాముడడవి

తే. భర్తనే వేడి సీతమ్మ పంచవటిని
గనిన బంగరు లేడిని గోరి పంపె
దేహియని వచ్చి రావణుడచట కపుడు
వనిత సీతను గొంపోయి లంక కేగె

తే. సహజ మైత్రితో సుగ్రీవుఁ సంధి చేసె
ధర్మ మార్గాన వాలిని నిహతుఁచేసె
మరల సుగ్రీవునకు రాజ్య మిచ్చి యామ
హిజను వెదుకంగ రాముదు హనుమనంపె

తే. ధరను వెదకుచు హనుమతా నవధి దాటి
యోనిజను కనుగొనె నంత లంక లోన
యపుడు సీతకు నిచ్చెనా యుంగరమ్ము
నగరమంత గాల్చి హనుమ తిరిగి వెడలె

తే. ప్రభువు సాగెను లంకకు ప్రతిన బూని
చకితుడాయెను రావణ చక్రవర్తి
దానవేంద్రుని రాముడు త్రుటిని దునిమి
యాభువిజ తోడ చేరెనయోధ్య కపుడు

పం. చా. ప్రజానురంజకంబుగాను పాలనంబు కొసలే
యుజేయ చింతలేమి లేక యుండె నంతనొక్కనా
డుజేరె నొక్కనింద రాముడెంతొక్రుంగి పోయె పృ
థ్విజేగె కాననంబు యంత తానె విష్ణుఁవాయెనే

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

---

## DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

# దొరసాని

- శ్యామలాదేవి దశిక

ఏమిటీ నేను కట్టుకున్న చీర బావుందా! ఈ చీరలో నన్ను ఎప్పుడూ చూసినట్లు గుర్తులేదా? కొత్తగా కొన్నావా అంటున్నారా. . . . ఇది ఏనాటి చీర అనుకున్నారూ!

"వెళ్తున్నది అమెరికా అనుకున్నావా లేక మీ ఆముదాలవలస అనుకున్నావా? ఇలా పెద్దాపురం చీరలో దిగావు" అంటూ కనీసం ఓ కిస్ అన్నా ఇవ్వకుండా ఆనాడు నన్ను కోప్పడ్డారు గుర్తుందా? సరేలెండి మీకు ఇవ్వాళ జరిగిందే గుర్తుండదు ఇక ముప్పై ఏళ్ళ నాటి ముచ్చటేం గుర్తుంటుంది! ఎయిర్‌పోర్ట్‌లో మిమ్మల్ని చూడంగానే నామొహం చాటంత అయితే నన్ను చూసి మీమొహం చింతపిక్కంత అయింది! స్టయిల్ గా సూటూబూటూ వేసుకొని నోట్లో సిగరెట్టుతో, నెత్తిమీద టోపీ పెట్టుకొని అదేదో సినిమాలో పిట్టలదొరల్లే పోజులు కొడుతూ వచ్చిన మీరు, నా ఆంధ్రా అవతారాన్ని చూసి ఆముదం తాగినట్లు మొహం పెట్టారు.

నేను ఈ దేశంలో కాలు పెట్టినది మొదలుకొని మన పాతచింతకాయ వ్యవహారం అంతా వదిలేసి, ఇక్కడ పద్ధతిలో దొరసాని స్టైల్లో వుండడం నేర్చుకోవాలన్నారు. నా గెటప్‌ని యమ అర్జెంటుగా మార్చిపారేయాలని మహా తాపత్రయపడ్డారు పాపం! మీకు గుర్తుందో లేదో నేను వద్దుమర్రో అంటున్నా వినకుండా వచ్చిన మూడోరోజే నన్ను బజారు లాక్కెళ్ళి నాకు పాంటూ, చొక్కా కొన్నారు! ఇంటికి రావడం తరువాయి అవి వేసుకోమని పట్టుపట్టారు. నేను వేసుకోనన్నాను. మీకు కోపం వచ్చి నాతో మాట్లాడడం మానేసారు. మర్నాడు ఆదివారం అయినా పొద్దున్నే లేచి చెప్పాపెట్టకుండా బయటకు చెక్కేసారు. మీకు తెలుసోలేదో, మీరు అట్లా బయటకు వెళ్ళటంతోటే బాత్రూంలోకి దూరి తలుపులేసుకొని మీరు కొనిపెట్టిన పాంటూ, చొక్కా వేసుకున్నా. అద్దంలో చూసుకొంటే నాకు నేనే కొత్తగా అనిపించాను.

నా చిన్నప్పుడు ఓ ఏడాది మావూళ్ళో వర్షాకాలంలో ఒకటే వానలు. ఏమిటి వర్షాకాలంలో వానలు కురవక వెన్నెల కురుస్తుందా? అంటున్నారా మీకంతా వేళాకోళం! అందరూ వానాకాలం అంటే విసుక్కుంటారు గాని నాకు మాత్రం చచ్చేంత ఇష్టంగా వుండేది. ఎందుకంటే రెండురోజులు వరసాగ్గా వానపడితే హాయిగా బళ్ళోకి వెళ్ళక్కర్లేదు. ఇంట్లోకూర్చొని బోలెడన్ని ఆటలు ఆడుకోవచ్చు! వర్షంకురిస్తే చాకలివాడు రాడు. ఎంచక్కా పెట్లోనుంచి తీసి మంచి బట్టలు వేసుకోవచ్చు. ఇలాంటి లాభాలు బోలెడు.

ఏమిటీ అసలుసంగతి చెప్పకుండా అడ్డమైన చెత్తా చెపుతున్నానంటారా? నాచిన్నతనం గురించి చెపితే చాలు, మీకు ఎక్కడలేని చికాకు వస్తుంది. ఒకసారి, మాసినబట్టలన్నీ చాకలాడి దగ్గర వుండిపోతే అమ్మ మా చిన్నన్నయ్య లాగు, చొక్కా ఇచ్చి వేసుకోమంది. జుట్టు చిక్కుతీసి నున్నగా దువ్వి గట్టిగా రెండు జడలు వేసింది. ఆ బట్టలేసుకొని మా తమ్ముళ్ళిద్దరితో కలిసి గోళికాయలు ఆడాను. ఆట చివరలో నాకే ఎక్కువ గోళీలొచ్చాయని కోపంతో ఇద్దరూ నా చెరో జడా పట్టుకొని గుంజారు. మీరు కొనిచ్చిన పాంటూ, చొక్కా వేసుకొంటే ఆ సంగతి గుర్తువచ్చింది.

ఆ తర్వాత ఏంచేశానో తెలుసా? మన పక్క ఎపార్ట్‌మెంటులో వుండే ఎలిజబెత్ లాగ జుట్టంతా పోగుచేసి నడినెత్తిమీద ముడిపెట్టి మనకున్న గళ్ళసోఫాలో అచ్చం మీరు కూర్చొన్నట్లే కాలుమీద కాలేసుకొని మీరు కాల్చే సిగరెట్టు పెట్టెలోంచి ఓ సిగరెట్టు తీసి నోట్లో పెట్టుకొని సిగరెట్ కాలుస్తూ టివీ చూసా! ఏమిటీ నిజంగా సిగరెట్టు కాల్చావా, వుత్తుత్తినే కాల్చావా అని అడుగుతున్నారా? ఇన్నాళ్ళుగ చెప్పంది ఇప్పుడు చెపుతాననుకుంటే మీరు ఒట్టి ఈడియెట్టే!

అయినా నాకో చిన్న డవుటూ! మనదంతా నాన్‌సెన్స్ - న్యూసెన్స్ వ్యవహారం, అదంతా వదిలేసి ఇక్కడ వాళ్ళలాగ వుండడం నేర్చుకోవాలని మీరేగా అన్నారు! మరి ఇక్కడ దొరసాని లాగ బట్టలేసుకొన్నప్పుడు, ఇక్కడ దొరసానిలాగ ఇంగ్లీష్ మాట్లాడినప్పుడు, ఇక్కడ దొరసానిలాగ సిగరెట్టు కాలిస్తే మాత్రం తప్పేంటిట? అహ మాటవరసకు అడుగుతున్నా లేండి ! !

**('తెలుగునాడి' సౌజన్యంతో)**




16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

# TELUGU FINE ARTS SOCIETY

## తెలుగు కళా సమితి

# Sankranthi Celebrations

## On Sunday, January 21st 2007, 3-7 PM

(An Exclusive Program for Children)

**At Sri Venkateswara Temple Auditorium, Bridgewater, NJ**

**http://www.venkateswara.org/conveyance_1.htm**

**To give performance, click on "Enroll Participants" link at** www.tfas.net
**Fill-in the form and submit on web or email to** events@tfas.net
**All completed registrations should be received by Jan 6th, 2007**

**Check your e-mail for confirmation of registration by 10 pm Jan 8, 2007.**

**Program Schedule**

| | |
|---|---|
| **3.00 PM – 3.30 PM :** | **Registration** |
| **3.30 PM – 4.30 PM :** | **Rangoli/Poster/Telugu reading and writing Competitions (for more details, visit www.tfas.net)** |
| **3.30 PM – 6.30 PM :** | **Performances by Children**<br>**Vocal (classical, folk and light music)**<br>**Dances (traditional, folk and movie)**<br>**Instrumental Music**<br>**Fancy dress Competition**<br>**Mono-action Competition**<br>**Poster Competition**<br>**Poem reading & writing Competitions** |
| **6.30 PM** | **Light Dinner** |

**Entry Donation: $5** (Participants & Children under 5 free)

**Eligibility: Parents of participant Kids should be TFAS members by Jan 21st, 2007**

All the participants in the events will be awarded Trophies.
Winners of competitions will receive cash prizes.

**For more information call**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Ramakrishna Eleswarapu | 732 390 5776 | Sunitha Kanumuri | 732 366 0509 | Kumar Utukuri | 973 625 2190 |
| Ananta Sudhaker Uppala | 908 251 5330 | Patanjali Kadiyala | 609 919 0680 | Satya Nemana | 732 762 7104 |
| Rohinikumar Vemula | 973 884 1633 | Sudhakar Rayapudi | 973 208 8957 | Prem Nandiwada | 732 683 0827 |

For more details please visit TFAS Home Page@ **http://www.tfas.net**

**In the event of inclement weather, please visit www.tfas.net for details**

# Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

- వేమూరి వేంకట రామనాథం

ఈ వ్యాసం యొక్క ఏకైక ఆశయం చరిత్రకు సంబంధించిన కావ్యం వ్రాయటంలో గల సమస్యలు కొన్ని చర్చించటం. చరిత్ర సూటిగా జరిగిన ఘట్టాలను కేవలం ఛాయాచిత్రం లాగా నిరూపిస్తుంది. అది దాని తక్కువ తనం కాదు; అదే దాని ఉద్దేశ్యం. కాని చారిత్రికాంశలతో నిండినదైనా, చారిత్రిక కావ్యం ఛాయాచిత్రంగా కాక కళా గరిష్ఠమైన చిత్రంలాగా ఉండాలి. అపుడే ఆ రచన "కట్టె, కొట్టె, తెచ్చె" వంటి కేవల భూతకాల విషయ సంగ్రహం కాక, కావ్య గుణం కలిగి యుంటుంది. సారస్వతంలో పేరు గడించే రచనగా నిలుస్తుంది.

చారిత్రిక కావ్య రచనలో వస్తుసేకరణలో కొన్ని ప్రత్యేక కష్టాలు ఉన్నాయి. మొదటిది చరిత్రలో వ్రాయబడిన విషయం కనుక, వెనుక వ్రాయబడి నలుగురిలో ప్రచారం పొందిన పద్ధతులకు భిన్నంగా వస్తువును విరచించటం కుదరదు. ఇటీవలి చరిత్ర అయితే - నేను వ్రాసిన "స్వాతంత్ర్యసిద్ధి" వంటిది - ఈ ఆంక్ష యింకా బలవంతమయినదిగా పరిణమిస్తుంది. ఎందుకంటే చాలమంది అందలి వివరాలను కనులారచూచి, లేక వీనులార విని, యుంటారు. అందువలన ఏ సంఘటననైనా నిరూపించటంలో వాస్తవికతను దీటుగా, అనగా సరిగా, జరిగినట్లు వర్ణించటం చాల ముఖ్యం. అలా చేయకపోతే సమకాలిక వృత్తాంతములో, లేక ఇటీవలి వృత్తాంతములో అయిన కారణంగా, వాటి స్పష్ట వివరాలు తెలిసినవారు వెంటనే "ఇది ఇలా జరగలేదు" అని కాని, "యీ సంఘటనలకు ఫలానా వ్యక్తులకు సంబంధం లేదు" అని కాని, విమర్శించగలరు. అందువలన ఏసంఘటనలో ఎవరు ఏవిధంగా ప్రవర్తించారో జాగ్రత్తగా వాస్తవికతకు దగ్గఱగా వర్ణించాలి. ఆ చారిత్రికాంశాలు క్షుణ్ణంగా గమనించి, వాటికి తగిన కావ్యత్వం కల్పించాలి. "విషయం" కాదు కవిత్వంగాని, కావ్యత్వం గాని కలిగించేది; అది నిరూపించిన, వర్ణించిన, తెలియ పఱచిన విధానం మీద అది ఆధారపడియుంటుంది.

జరిగినది ఒక విధంగా కాక రెండు విధాలుగా వర్ణించబడిన అవసరాలు భారత భాగవతాలలో చాల ఉన్నాయి. వీటి మూలకర్త వ్యాసుడే అయినా - ఏ కారణం చేతనో భిన్న వివరాలు ఒకే సంఘటనకు కల్పించ బడినాయి.

ఉదాహరణలు కొలదిగా తీసికొందాం. పరీక్షిత్తు జననం విషయంలో రెండు రచనలలోను రెండు (భిన్న) విధాల వర్ణనలున్నాయి. భాగవతములో: అశ్వత్థామ బ్రహ్మాస్త్రానికి తల్లి గర్భములో శిశువు "గతాగత ప్రాణుడై" కొట్టుకుంటూ ఉంటాడు. అప్పుడు విష్ణుమూర్తి తన "గదా దండంబు గిఱగిఱ ద్రిప్పి, విప్రుని (అశ్వత్థామయొక్క) చిచ్చఱమ్ము వేడిమి పోడిమి చెఱచి, ...... గర్భంబు కందకుండ రక్షించాడు. చావు గండం తల్లి గర్భంలోనే తప్పి శిశువు సవ్యంగా సుఖప్రదంగా బైటకు వస్తాడు. కాని మహాభారతంలో ఈ విషయం మఱొక తీరున చెప్పబడింది. ఉత్తర ప్రసవించింది, కాని "బాల శవంబు"ను. దానికి కృష్ణుడు ప్రాణం పోశాడు. ఎలా గనగా - భారతములో వలె కేవలం చక్రం త్రిప్పికాదు - "నేను బొంకు పలుకనేని..." ఇలా ఎన్నో చదివి చివరకు

గీ. "మహిత సత్యంబు (బరమధర్మంబు, గాఢ
నిర్మల బ్రహ్మచర్యంబు, నిత్య స్తుప
తిష్ఠితంబులై నా యందు దేజరిల్లు
నేని యిబ్బాలునకు జీవమిపుడ వచ్చు"

అని ప్రతిన చేస్తాడు, శిశువుమేను తన చేతిలో పట్టుకుని. అపుడు "బాలుని మేనికి బ్రాణముల్ వచ్చె."

మఱొక విషయ వ్యత్యాస ఉదాహరణం గమనించుదాం. ఇది కూడ పరీక్షిత్తుకు సంబంధించినదే వాని జననంలో లాగా వాని మరణంలో కూడ కథా రచనలో భేదం ఉన్నది. మహాభారతములో పరీక్షిత్తు తుదివఱకు తన ప్రాణం కాపాడు కొనవలెనన్న అమిత తాపత్రయంలో మునిగి పోయినాడు. గడువు దాటుతున్నదన్న ధైర్యంలో ఒక ఫలం ఆరగించ పోగా, "లోపల నల్లని క్రిమియై తోచి మఱియు లత్తుక వర్ణంబున పామై" తక్షకుడు వానిని కఱచిపోయాడు. ఆమేడకూడ విషాగ్నిలో దగ్ధమయింది.

కాని భాగవతంలో: శాపం వార్త తన చెవుల పడగానే, పరీక్షిత్తు "ఉరగాధీశ విషానలంబునకు మేనొప్పింతు శంకింప, నీశ్వర సంకల్పము నేడు మానదు" అన్న మనో నిశ్చయానికి వచ్చి, "గంగా తరంగిణీ దక్షిణ దుకూలంబుననే బూర్వాగ్ర దర్భాసనంబున నుత్తరాభిముఖుండై యుపవేశించి... ప్రాయోపవిష్టుం" డాయెను. తుట్టతుది గడియలో తక్షకుడు ద్విజరూపమున వచ్చి, కామరూపుండగుటచే, "ఉరగంబై" రాజును కఱచెను; పరీక్షిత్తు "భస్మీభూతుండయ్యె"ను.

ఈ భారత - భాగవత వర్ణనా వ్యత్యాసం బహుశః భారతము రాజులకు చెందిన కథ యగుట వలన, భాగవతము ఎక్కువగా

ఆధ్యాత్మికదృక్పథంతో నిర్మించిన గ్రంథం అగుటవలన, అని ఒక సమాధానం మనం చెప్పుకొనవచ్చునేమో.

ఈ వ్యాసానికి ప్రధానమైన అంశం ఏమంటే; పరీక్షిత్తుని ఎవరు చూశారు, ఏ చరిత్రకారుడు స్పష్టంగా అతని కథ, అంతము కల్గిన పద్ధతి గుఱించి వ్రాశాడు? అదంతా వ్యాసుని వ్రాతయే. ఆయనే రెండు విధాలుగా కథను ముగించాడు.

చారిత్రిక కావ్యంలో ఏముఖ్య విషయమైనా వాస్తవికతను అతిక్రమించి వ్రాయరాదు. బాగున్నది కదా అని ఏదో కల్పన చేయరాదు, వాస్తవాన్ని సరిపోలనిది.

ఇదొక బలిష్ఠమైన ఆంక్ష. ఈ కారణంగా - ఇక్కడ ఉదాహరణగా తీసికొన్న "స్వాతంత్ర్యసిద్ధి" కావ్యంలో రచయిత మీద సంక్రమించే మౌలిక నిబంధనలు కొన్ని సూచిస్తాను. ఆ చరిత్ర చాలమంది ప్రజల కింకా కనులకు కట్టినట్లు ఉంటుంది కాబట్టి, యీవిషయంలో తీసుకొనవలసిన జాగ్రత్త చాల కఠినమైనది. ఇది అనేక విధాలది.

ఒకటి, ఎన్నుకొన్న పాత్రలను గుఱించి. ఎందఱను, ఎవరెవరిని, ఎవరి కెంత ప్రాధాన్యం ఈయాలి, అన్న ప్రాథమిక విషయాలు, ఏ గాందీ నెహ్రూ వంటి పాత్రల విషయంలోనో సరిగా నిర్ణయించటానికి కొంత అవకాశం ఉన్నది గాని - కనీసం ఉన్నట్లు అగుపడుతుంది గాని - స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న అనంతజన వర్గంలో ఎందఱో కావ్యంలో ప్రత్యేకంగా, వర్ణించడం కాని, వారి చర్యలు చిత్రించటం కాని సంభవమా, అవసరమా? ఇటీవలి కథ కనుక, ఈ స్వాతంత్ర్య సంగ్రామం లో పాలుగొన్న వారు, వారి దగ్గఱి సంతతి యింకా జీవించి యున్నారు కనుక, వారి తక్షణ ప్రతిస్పందనను గుఱించి కావ్యకర్త మనసులో సంపూర్ణంగా మథించుకొన వలసిన అవసరం ఉంది. వారి ప్రవర్తనలకు చారిత్రికంగా గల ప్రాధాన్యం మాత్రం మనసులో ఉంచుకొని, దానిని విస్మరించనంత వఱకు వారికి కావ్యంలో స్థానం కల్పించవలసి యుంటుంది. ఈ కారణంగా జిన్నాను వలసినంతగా పేర్కొన్న పిదప వాని అనుయాయులను - లాయక్ ఆలీ వంటి వారిని - గుఱించి ప్రత్యేకంగాను విస్తృతంగాను చెప్పవలసిన అవసరం లేదు, అని నా నిర్ణయం. మఱొక కుతూహలకరమైన విషయం జయప్రకాశ్ నారాయణ్ చాల ప్రఖ్యాత పురుషుడు; వాని కార్యక్రమాలను గురించిన ముచ్చట వలసినంత క్లుప్తంగా నా కావ్యంలో ఇముడ్చవలసి వచ్చింది. ప్రధానాంశాలు రెండు: అతడు మొదటలో అహింసాపథకాలకు తలయొగ్గిన వాడుకాదు. కాని క్రమంగా సామ్యవాది అయి, తన ప్రత్యేక రాజకీయ సందేశంతో దేశానికి హితమే కూర్చే వానిగా వానిని రూపించాను; అంతకన్న దీర్ఘంగా ఈ కావ్యంలో వానికి స్థానం కల్పించలేదు. ఇది రచయితగా నా నిర్ణయం ఇలాంటి "ఇరుకు" నిర్ణయాలు చారిత్రిక కావ్య రచనలో ఉండక తప్పదు. అందున ఇటీవలి చరిత్రను గూర్చిన రచనలలో.

మన ప్రసిద్ధ కావ్యములు పూర్వగాథా సంబంధితములు; వాటిలో చాల భాగము భగవత్సంబంధమైన పాత్రలతో నిండి ఉంది. అందులోని ప్రధాన పాత్రలను వర్ణించటంలో అతిశయోక్తి విరివిగా ప్రయోగింపబడింది; దానికి గల విలువ మనకా పాత్రలపైన గల భక్తి కారణంగా, లేక "అలాంటి" పాత్ర "అంత" ఘనంగా ఉండక పోదు అన్న అచర్విత - ఊహ వలన, మిక్కుటంగా నిలిచి ఉంటుంది. కృష్ణుడు, రాముడు మొదలయిన అవతారపురుషుల వర్ణనలను అటుంచుదాం; వారి యెడ కవులు ప్రయోగించిన అతిశయోక్తి చర్చకు లొంగనిది. మిగత పాత్రలను - ఉ. ధర్మరాజు - గమనిస్తే, కొన్నికొన్ని ఔన్నత్యవర్ణనలు అతిశయోక్తికే అతిశయం కలిగించేటంత ఉన్నతంగా ఉంటాయి. ఈ సందర్భంలో చక్కని ఉదాహరణం "ఎవ్వాని వాకిట నిభమదపంకంబు" అన్న సీసంలో చేయబడిన ధర్మరాజు వర్ణన. దానికి తేటగీతి చూడండి.

అతడు భూరిప్రతాప మహాప్రదీప్త
దూర నిఘటిత గర్వాంధకార వైరి
వీరకోటీర మణి ఘృణివేష్టితాంఘ్రి
తలుడు కేవల మర్త్యుడే ధర్మసుతుడు. -విరాటపర్వము, 2-191

"కేవల మర్త్యుడే" అన్న శబ్దాలు వాచ్యం చేస్తాయి కూడ, ఈవర్ణన మానవాతీత వ్యక్తికి చెందినంత అతిశయోక్తి గర్భితంగా ఉందని.

ఈ విధమైన వ్యక్తి వర్ణనలు మనం కనులార చూడని వ్యక్తులకు చెందినంత వఱకు మనలో ప్రశ్నలు విపరీతంగా రేకెత్తించవు. కాని ఇటీవలి చరిత్రలో నలుగురకు బాగా తెలిసిన వ్యక్తులను వర్ణించేప్పుడు వారిపై వెదజల్లే పొగడ్తలో చాల జాగ్రత్త వహించవలసి యుంటుంది. మూడు కారణాలు ప్రత్యేకంగా చెప్పవలసినవి ఉన్నవి. ఒకటి ఒక వ్యక్తిపై కవి కురిపించే ప్రశంసవానికి నిక్కంగా తగునా అన్న ప్రశ్న రేకెత్తవచ్చును. ఎందుకంటే వర్ణింపబడిన వ్యక్తిని గుఱించి చాల మందికి - నేటికి సజీవులైయున్నవారికి, ఇటీవలి చారిత్రిక ఉదంతాలను వినియున్నవారికి, ఎన్నో "దగ్గఱి" విషయాలు గుర్తు ఉంటాయి. వర్ణనలు వాటికి భిన్నంగా ఉంటే వెంటనే చదువరికి వెగటు కలుగుతుంది. రెండు, పూర్వ గాథలలో "మంచి" వారని పేరు పొందిన వారి వర్ణనలలో అమిత ప్రశస్తిని ఇమిడ్చినా ఫరవాలేదు; చదువరి కిది పరిచితమైనదే; కాని ఇటీవలి చరిత్రలో పెక్కురిని ఒకే

This page is sponsored by Livingston Pediatrics

విధంగా - అతి బ్రహ్మాండ నాయకులుగా - వర్ణిస్తే, ఆవర్ణనలు కొంత ప్రశ్నాస్ఫోరకంగా ఉంటాయి. మూడు, ఏ చారిత్రిక వ్యక్తిని తీసికొన్నా, మానవ సహజమైన "నీడ" వాని ప్రవర్తనలో ఏస్వల్పమైనా ఉంటుంది. ఈ కారణంగా వాని వర్ణన సాధ్యమైనంత వఱకు ప్రస్తుతికి నిరభ్యంతరమైన విధంగా మాత్రమే పొసగటం శ్రేయస్కరము.

నా "స్వాతంత్ర్యసిద్ధి" కావ్యంలో ఈ పరిమితులను అనుక్షణము పాటించవలసిన అవసరం నేను గమనించాను, గౌరవించాను. వివిధరాజకీయాభిప్రాయాలతో, అంతర్మత భేదభావాలతో నిండిన మన స్వాతంత్ర్య సమరం సందర్భంలో ప్రతి నాయకుని వర్ణనలోను వాని కెంతవఱకు, ఏయేవిధమైన ప్రశంసా వాక్యాలతో పొగడ్తను కూర్చవలెనా అన్న ఆరాటం నన్ను మొదటి నుండి తుది వఱకు వేధించుతూనేఉంది. నేను కూర్చిన "భారత లక్ష్మీ రత్నహారము" అన్న కేవల నాయక వర్ణన - అధ్యాయంలో నేను నాపైన నిల్పికొన్న ఆంక్షలు పాఠకునికి విదితమవుతాయి. ఏ నాయకుని గొప్పతనం ఎక్కడ ఉన్నదో, అది మాత్రం నిరూపించి, ప్రశంసించాను. "కనినంతనే సింగమనిపించి కుదిలించు వాడి చూపుల" వానిగా ప్రకాశంను, తన పైన పడ్డ లాఠీ దెబ్బ యొక్కొక్కటి ఆంగ్లాధిక్య పైశాచి కాందోళమ్మొ శవపేటి మేకగును, సంతుష్టుండనే" నన్న లాలాలజ్పతిరాయిని, "కాంగ్రెసు సుదీర్ఘ చరితకు గ్రంథకర్త"గా పట్టాభిని, "వేదమును, గీత, పురుషసూక్తాది వచన మందుగల యంతరార్థమ్ము మఱచిపోయి, కుల విభేదమ్ములను పెంచుకొనెడి జనుల ధిక్కరించు" "ధీరు"నిగా అంబేద్కరును, బీహార్ భూకంపక్లేశంలో సేవ చేసిన "యుధిష్ఠిరాననుని" గా రాజేంద్రప్రసాద్ ను, "భాషణము భీము గదవలె భీషణమ్ము" అని గోవిందవల్లభ్ పంతును, ఝాన్సిలక్ష్మికి చెల్లెలుగా దుర్గాబాయిని, "మహమ్మదీయుల బాహుళ్య మటు లనుంచి, వివిధమతసఖ్యసూత్ర ప్రవృద్ధునిగా షేక్ అబ్దుల్లాను, "మతము మించి ఫ్రాంటియర్ గాంధి బిరుదు బడసి"న వానిగా అబ్దుల్ గఫర్ ఖానును - ఈవిధంగా ఒక్కొక్కరిని ప్రత్యేకతను మాత్రం - చారిత్రకంగా విస్మరించరాని ఘనతను - ఆవ్యక్తుల వర్ణనలలో ఇరికించాను. ఇది చారిత్రక వాస్తవికతకు అత్యవసరమైన రచనా పద్ధతి.

నిజానికి కళ్ళుమూసికొని గాంధీ గాంధీ అన్న పొగడ్తకు అలవాటు పడిన ప్రజలకు "తులనము" అన్న సీసపద్యములో గాంధీ యొక్క ప్రవర్తనా వైవిధ్యం సూచిస్తూ, కొన్ని పట్ల వాని చర్యలు సులభం గా అందరకు గ్రాహ్యం కానంత విచిత్రమైన వని కూడ సూచించాను. చారిత్రక కావ్యంలోని వ్యక్తి వర్ణనలు తీగెమీద చేసే నర్తన వంటివి. వాటికి వాస్తవికత, జాగ్రత్త, పరిమితి అవసరం.


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla espanol, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

## DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

| | |
|---|---|
| **Digital Radiography:** | Fast & Safe X-rays With Less Radiation |
| **Preventative Care:** | *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment* |
| **Oral Surgery:** | Surgical & Non-Surgical Extractions |
| **Endodontic Therapy:** | *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy* |
| **Periodontal Therapy:** | Soft Tissue Management with Prodentec Ultrasound Scalers |
| **Prosthetic Dentistry:** | Metal Free Partials, Complete Dentures & Night Guards |
| **Cosmetic Dentistry:** | *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges* |

- **Affordable Quality Dental Care For Entire Family**
- **Special Courtesy For Patients Without Insurance**
- **Gentle Care for Sensitive Patients**
- **Personalized Care for All Ages**
- **Most Insurance Plans Accepted**
- **Senior Citizens Discount**

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

## 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

## స్వానుభవ పాఠాలు

పూటపూటకు కడుపు ఖాళీయగును
రోజురోజుకు పెరుగు వాంఛలన్నియును
కడుపునింపిన మాత్రమె యుండ లేదు మనిషి
వాంఛలుడిగినగాని పొంద లేదు ముక్తి
సొమ్ము సోకులున్నవని సంబఱమదేల
సుఖశాంతుల మొందెదమ నిబ్బఱము గాను
సతిసంతానములున్నారని సంతసించ గలమా
సమయము, మనసులు మనకు గాకున్న
చదువు సంధ్యలున్నాయని తెగ నీల్గఱాదు
సంస్కారమె లేకున్న దల్చఱెవ్వరు మనసునందు
శిఖరమెక్కితినని గర్వపడ నదేల
దుఃఖమాగదు కద క్రింద నున్న కంత కానలేకున్న
పఱులమెప్పుకై పనులు జేయఱాదు
కోఱినఱచరాదు మనోభావముల భీతినొంది
వెఱ్ఱివారలను జేయు నహంకారమే మనకున్న
నిర్వికారులఁజేయు మన మనసుల మనమెఱిగి యున్న
గిరుల పిండిజేయగల సామర్థ్యమున్నంత
నీరు పల్లము జేఱకుండ నాపగలమా?
దేహాంగముల మార్చెడు తంత్ర, యుక్తిగతులు మనకున్నా
ఇహమన్న మోహముడిగిన జీవాత్మనుంచ గలమా?
పైమెఱుగుల్లేని దేవుళ్ళకూ లేదు యాదరణ భువిలోన
వైభవమ్మున దేలు స్వాముల కించపఱచ నెంచుటదేల
కాముకులమై వాఱిఁజేరి, తదుపఱి దూషింప సబబు కాదు
అమృతముండగ వచ్చు మట్టి, బంగాఱు, యితఱ పాత్రలందు
యేమార్పున పాత్రనే గుఱ్తింతించిన పొందలేము నమృతమును

శాంతిమంతుల నెప్పుడు సాధించ రాదు
సాధువుల, స్వాముల నడవడి తర్కింప రాదు
బంధుజనులయందు పగ సుఫలమీయ లేదు
కుతిమతుల నెన్నడు కార్యార్థమునకైన కోఱి చేరరాదు
తల్లుల మమకారమునకు హద్దులనర్థింప తగునా
పిల్లల నిస్సహాయతకు వాఱిని నిందింప సబబౌనా
తండ్రులహాహాకాఱములకర్థముండక పోవునా
కొడుకుల సహనానికి సరిహద్దులుండకుండునా
బాధ్యతల నెఱుగవలనన్న యనుభవమవసరము లేదు
స్వార్థచింత తగ్గినంత పఱార్థ మర్థమైపోవు
అనుభూతుల నెఱుగ గల్గిన అవ్యక్తరూప మవగత మైపోవు
దాని నంగీకఱింప గల్గిన మనసు భారముడిగి పోవు
నేను నావారను భావముతో జేయు నుపకారము
కానేర దెన్నటికి నా ధర్మముతో సమానము
అనురాగమన్నది రాదు రక్తబంధువుల మైన
అనుబంధ మేర్పడు యెవరితోనైన అనురాగమే యున్న
అనురాగమన్నది రాదు అనుకఱణ వలన
అనుబంధ మేర్పడదు జీవితమన ధృక్పథములు విభిన్నమైన
అనుమానమునకు మించిన మనస్తాపము లేదు
అనుభవమునకు మించిన గుఱువు లేదు
నీ వాఱికి నువ్వు చేసినదంతయు
నీ తపన తాపత్రయముల దీర్చుకొందుకే
యెవరైన వాటిని గుఱ్తించి నట్టైన
నది వారిని వారు మన్నించు కొందుకే

\- మోహన్ వల్లభజోస్యుల

### Dr. Yellapragada Subbarow Essay Contest

Telugu Fine Arts Society is pleased to honor the memory of Dr. Yellapragada Subbarow with an essay writing contest for high school students . Learn about Dr. Subbarow's life and his medical research at http://medind.nic.in/jac/t01/i1/jact01i1p96.pdf

**First Prize: $500** **Second Prize: $300** **Third Prize: $200**

***Topic: The introduction and advances of modern western medicine and pharmaceuticals in the developing world are a threat to traditional medicine***

The essayists can choose to either argue for or against the statement in their essays. Rules of the contest: (Please connect to http://www.tfas.net for additional information)

(1) Contestants should be attending high school (9th through 12th grades) at a US or Canadian school. Citizenship and immigration status of the student or his/her parents is not a factor in determining eligibility. Both or one of the parents must be Telugu speaking. (2) One of the objectives of TFAS is to foster a sense of community among the Telugus. If the Child's parents are members of a Telugu cultural or social organization in their city or state, they are encouraged to have the that organization endorse the child's participation through an independent e-mail to the president@tfas.net. Such endorsement does not influence the outcome of the contest. (3) The essay should be between 600 to 900 words long. While research is encouraged and sources have to be acknowledged (as in a typical high school essay) the essay should represent original thinking and arguments by the writer. Large passages and verbatim quotations from published material will not receive credit. (4) **The essays have to be submitted as word documents through e-mail to essaycontest@tfas.net between Jan 26 and Jan 31, 2007**. Do not embed any other objects such as pictures, spreadsheets etc., in the essay. A short resume of the contestant should be sent along with the essay. (5) The names of the winners will be announced by March 10, 2007. Decision of the judges will be final. All participants will be notified by e-mail of the decision. The details of the winners and copies of their essays may be released for publication in the print media, and to TV and Internet publications. By entering the contest, the participants consent to such use of their work and release of personal information to the media. (6) Prizes will be awarded to the winners at the TFAS UGADI celebration in the first or second week of April 2007 in New Jersey. Those winners who cannot attend in person will be sent prize money by check through mail.

# Chaitanya Sravanthi

**TANA Programs in A.P** **December 22 – 30, 2006**

**Guntur, Kuchipudi, Vijayawada, Visakhapatnam, Hyderabad**



Chaitanya Sravanthi .. Stream of Consciousness .. Language, Culture, Art, Formalities, Food, Clothing were in existence even before us. They are still available today because, some of us in this society are following, practicing and enjoying them. We work hard at preserving, enriching the riches given to us by our parents, grand parents and feel proud of passing them along to our kids. However, we are a bit lacking in treating our culture and history in a similar manner. If this continues, our heritage, our culture and thus we, will be limited to few fairy tales in the future.

It is every ones civic duty to serve their culture and heritage and preserve it for future. It is the responsibility of the organizations, which they have established for themselves, to provide a way to perform this service. With that motive, our beloved organization 'TANA' has embarked on organizing several Culture, Language and Social Welfare programs in Andhra Pradesh. For us, this rare opportunity comes In the name of 'Chaitanya Sravanthi'.

Event Details

| | | |
|---|---|---|
| December 22, 23 and 24 | Folk Arts Festival | Guntur, Venkateshwara Vignaana Mandiram |
| December 25 | Telugu University's Traditional Dance Festival | * Kuchipudi |
| December 26 | Discussions with Krishna Dt. Officials on Development Projects | * Vijayawada |
| December 27 | Physically Challenged Child Artists Promotion Programs | Visakhapatnam, Port Stadium |
| December 30 | Telugu Language Promotion Program | Hyderabad, Ravindra Bharathi |

* TANA will participate as a guest at these events

It is true that we are living far away from our mother land. It is very typical for us to have a question "WhatKind of service can I provide". However, we are all nice branches, leaves and flowers of the great grand tree 'Telugu Talli'. If the mother root doesn't get the right nutrition on time, no matter how great the tree is, it won't survive. Let us all be vigilant of the current happenings and understand the bleak future of our culture. Let us all work together for the preservation of our culture. Please join hands and become Chaitanya Sravanthimembers.

Read these few simple responsibilities of Chaitanya Sravanthi members.

1). Distribute the program/event details to your friends and family. 2). Encourage others to become Chaitanya Sravanthi members. 3). Collect details of your friends traveling to India in December and see that they attend these events. 4). Identify endangered Art Forms and inform TANA along with the details of Artists who perform them. 5). Donate funds, either by yourself or from your friends. 6). See the possibility of 'You' attending these events.

We are sure that you will agree with us 'These are simple responsibilities'. Your partnership will ensure the success of these programs. We are hopeful that you will be a part of Chaitanya Sravanthi.

Sincerely

Dr. Hanumaiah Bandla
TANA President
Phone: 248 470 1630
Email: hbandla@aol.com

Smt. Saroja Sagaram
Cultural Chair
Phone: 215 699 6367
Email: ssaroja@verizon.net

Damu Gedala
Cultural Co-Chair
Phone: 856 577 7112
Email: rgedala@yahoo.com

Udaya Kumar Chapalamadugu
Coordinator-TANA India Activities
Phone: 248 760 0290
Email: uchapal@gmail.com

# Chaitanya Sravanthi

TANA Programs in A.P — December 22 – 30, 2006

Guntur, Kuchipudi, Vijayawada, Visakhapatnam, Hyderabad



## Physically challenged child artists promotion

**Port Stadium, Visakhapatnam, December 27, 2006.**

These activates will begin with free eye camp conducted by Sankara Foundation. In the afternoon, physically challenged child artists from Visakhapatnam, Vijayanagaram, Srikakulam and Vijayawada will showcase their talent in music, dance, art, math and science. With the presentation of various awards and other needy items (wheel chairs, canes etc.) to the artists, the program will conclude.

For further information, please contact Smt. Saroja Sagaram (215 699 6367) or Sri Damu Gedala (856 577 7112).

## Donation Form

Mail To: 49 Salem Street, Edison, NJ 08820 Attn: Damu Gedala

All donors will receive "Chaitanya Sravanthi" DVD and Souvenir

| | | | |
|---|---|---|---|
| Name | | | |
| Address | | | |
| Phone | | Email | |



| | | |
|---|---|---|
| Donation($) | | (Checks payable to TANA or provide Credit Card details) |
| Recognize in the name of | | |
| E.g.: Your parents, Grand Parents, Any organizations, Non profit organizations etc. | | |
| Mark the check payable to: TANA, send to 49 Salem Street, Edison, NJ 08820 attn: Damu Gedala | | |

| √ | Visakhapatnam | Dollars | Number of units | Total |
|---|---|---|---|---|
| | Auditorium related facilities | 1000 | | |
| | Boarding, lodging & remuneration for one physically challenged children troup | 250 | | |
| | Cash prize for one academically talented & physically challenged child | 125 | | |
| | Wheel Chair | 125 | | |
| | Canes and eye glasses | 50 | | |
| | Meals | 10 | | |

| Credit Card Details | |
|---|---|
| Card | ____Visa<br>____MasterCard |
| Number | |
| Exp. Date | |
| Signature | |

# మార్పు

- రాధికనోరి

ప్రీతికి చాలా కోపం వచ్చేసింది. అయినా సరే సాధ్యమైనంతగా కోపాన్ని అదుపులో పెట్టుకుని అనునయంగా మాట్లాడటానికి ప్రయత్నించింది. "గిరీ! నీప్లాను బాగానే వుందికానీ అది తీరటానికి చేసే నిరీక్షణలో మన బంగారంలాంటి కాలం వ్యర్థంగా గడచిపోతోంది. We are loosing precious time. తెలుస్తోందా నీకు?" అని అడిగింది మెల్లిగానే.

"ఏమీ ఫరవాలేదు ఒకటిరెండేళ్ళలో కొంపలేవీ మునగవు. నువ్వు అనుకున్నంత ఆపదేమీ ముంచుకు రాదు. నువ్వు భయపడుతున్నట్టు ఆకాశం ఏవీ విరిగి మీద పడదు" గిరి టక్కున సమాధానం చెప్పేసాడు. "ఒకటి రెండేళ్ళే అని ఏమన్నా గారంటీ వుందా?" ప్రీతికి మళ్ళీ కోపం వచ్చేస్తోంది. "అబ్బా ప్రీతీ! అమెరికా వెళ్ళిన తర్వాత కానీ పిల్లల సంగతి ఆలోచించటం జరగదని పెళ్ళికి ముందే చెప్పాను కదా! నువ్వు ఒప్పుకున్నావు కూడాను అప్పుడు గుర్తుందా?" గుర్తు చేసాడు గిరి. ఆమాట నిజమే! courtship days లోనే గిరి స్పష్టంగా చెప్పేసాడు తనకి అమెరికా వెళ్ళే వుద్దేశం వున్నట్టు, ఆతర్వాతే పిల్లల సంగతి ఆలోచించదలుచుకున్నట్టూ. గిరి అన్నట్టుగా దానికి ప్రీతి అంగీకరించిన మాటకూడ నిజమే. కానీ అప్పుడు అమెరికాలో పరిస్థితి వేరుగా వుండేది. వుద్యోగాలు తేలికగా దొరికేవి. పెద్ద డిగ్రీలు లేకపోయినా చిన్నచిన్న కంప్యూటర్ కోర్సులు చేసిన వాళ్ళు కూడ మంచి వుద్యోగాలు సంపాదించి బోలెడంత డబ్బులు గడించేవారు. అందుకే అతి త్వరలో వాళ్ళకి కూడా అమెరికా వెళ్ళే సువర్ణావకాశం వచ్చేస్తుందని ఎంతో ఆశపడ్డారు. కానీ ప్రపంచంలో ఎవ్వరూ వూహించని విధంగా అక్కడ economy చాలా గట్టి దెబ్బ తినటం, యుద్ధం రావటం, దానివలన job market మరీ ఘోరంగా అయిపోవటం జరగటంతో వాళ్ళ ప్లాను అనుకోకుండా పాడయింది. అయినా గిరి అమెరికా అమెరికా అని జపం చేయటం మాత్రం మానలేదు. అవకాశాల కోసం ఆశపడటం అంతకంటే మానలేదు. కానీ ప్రీతి మాత్రం పిల్లల కోసం తపించటం మాత్రం మానలేక పోతోంది. ఆడదైనందువలన తల్లినవ్వాలన్న తపన, ఆతురత సహజంగానే ఆమెకి ఎక్కువగా వున్నాయి. వెళ్తామో, లేదో తెలీక, ఒకవేళ వెళ్ళినా ఎప్పుడు వెళ్తామో తెలీని విషయానికి పిల్లల్ని కనటం అన్న అతి ముఖ్యమైన విషయాన్ని ముడి పెట్టటం చాలా అవివేకంగా అనిపిస్తోంది ఆమెకి. పెళ్ళికి ముందు ఒకటి అనుకుని గిరి పెట్టిన షరతుకు వప్పుకుంటే ఆ తర్వాత ఇంకోటి జరిగింది. అయితే ఒకసారి ఒప్పుకున్నామని ఇంక ఎప్పటికీ ఆ నిర్ణయానికి బందీగా వుండాలా? పరిస్థితులను బట్టి అవసరమైతే నిర్ణయాలని మార్చుకోవటం తెలివైన పని కదా? అని ఆలోచిస్తోంది ప్రీతి.

"గిరీ! కాలిఫోర్నియా నుండి నాస్నేహితురాలు ఇమైలు చేసింది. వాళ్ళ వుద్యోగాలకి కూడా ముప్పు వచ్చేట్టుగా వుంటే ఇక్కడి ప్రాజెక్టులలో ఏవన్నా assignments దొరుకుతాయేమోనని ప్రయత్నిస్తున్నారుట. అసలు అక్కడ చాలామంది నిలకడ అయిన వుద్యోగం కనుక దొరికితే ఇండియా వచ్చేయటానికి కూడా సిద్ధంగా వున్నారుట. ఈ ఘోర పరిస్థితులలో మనకి వుద్యోగాలు వచ్చి, వీసాలు దొరికి, ఎప్పటికి వెళ్ళగలమో తెలీదు. అందుకని నామాట విని ......." ఆమె మాట ఇంకా పూర్తికాలేదు. పక్కకు తిరిగి చూస్తే గిరి ఆదమరచి నిద్ర పోవటం చూసి ఇంక మాట్లాడటం ఆపేసింది ప్రీతి. అసహాయత్వం, బాధ, కోపం, అశాంతి... వీటన్నిటితో నిద్ర పట్టక చాలాసేపు అటూ ఇటూ దొర్లి ఎప్పటికో నిద్రపోయింది.

మర్నాడు ఇద్దరూ ఆలస్యంగా నిద్రలేచారు. రాత్రి జరిగిన వాదులాట ఇంకా గుర్తుంది ప్రీతికి. అందుకే మౌనంగా తన పని చేసుకుంటోంది. ఆదివారమని గిరి కూడా అన్ని పనులూ తీరికగా చేసుకుంటున్నాడు.

వ్యాయామం చేసి, స్నానం, పూజ అన్నీ పూర్తి చేసుకుని అతను వచ్చేసరికి ప్రీతి తీరికగా టి.వి. చూస్తూ కనిపించింది. వంటింట్లో వంట మొదలెట్టిన సూచనలు మాత్రం ఏవీ కనిపించలేదు. నోరు తెరిచి అతనేదో అడిగేలోపే డోర్ బెల్లు మోగింది. ఆటోకి డబ్బులిచ్చి తల్లితో లోపలికి వచ్చాడు. "అక్కడ అందరూ ఎలా వున్నారమ్మా?" అంటున్నాడు. "బాగానే వున్నారురా. ఇక్కడ మీరిద్దరూ ఎలా వున్నారు?" అంటోంది ఆవిడ. "బాగానే వున్నాం, అనుక్షణం కొట్టుకుంటూ" కక్షగా మనసులో అనుకున్నాడు గిరి. "బాగున్నారా అత్తయ్యా? బస్సు టైముకే వచ్చేసినట్లుందే?" అంటూ పలకరించింది ప్రీతి. "టైముకే వచ్చింది కానీ. అబ్బ ఒళ్ళు మాత్రం హూనం అయిపోయింది" అంది ఆవిడ. తల్లి స్నానికి వెళ్ళగా చూసి మెల్లిగా ప్రీతిని అడిగాడు గిరి. "ప్రీతీ! వంట ఇంకా మొదలెట్టినట్టు లేదే" అని. ప్రీతి చటుక్కున తలెత్తి చూసింది. వెంటనే తనని తాను సంబాళించుకుని, "లేదు , ఇవాళ ఏమీ వండాలని లేదు. ఈ పూటకి బయట తినేద్దాము. రాత్రికి తర్వాత ఆలోచిద్దాము" అంది మెల్లిగా. గిరికి కోపం ముంచుకొచ్చేసింది. "నీకేమన్నా మతి పోతోందా? ప్రయాణం చేసి అలిసిపోయి మా అమ్మ ఇంటికి వస్తే ఇంట్లో వండను, బయట తిందాం అంటావేమిటి? ఇదేనా అత్తగారంటే నీ మర్యాద?" గట్టిగా అడిగాడు. "ఇందులో అమర్యాద ఏముంది? బద్ధకంగా వుండి ఒక్క పూటకి కాస్త బయట తినేద్దాం అన్నాను. అదేమన్నా తప్పా? ఇంతకు ముందు ఎన్ని సార్లు అలా తినలేదు? అంత కోపం

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

తెచ్చుకోవాల్సినది ఏముంది ఇందులో?" అంటూ రెట్టించింది ప్రీతి. ఇదివరకటికీ, ఈరోజుకీ చాలా తేడా వుంది. మార్పుకోసం ఎప్పుడైనా సరదాగా బయట తినటం వేరు. వూరినుండి ఇంటికి అప్పుడే వచ్చిన వృద్ధురాలు, అలిసి పోయి వుంటుందేమోనన్న ధ్యాస కూడా లేకుండా, అత్తగారు అన్న గౌరవం కొంచెమన్నా అసలే లేకుండా ఇంట్లో వండను, బయట తినండి అనటం వేరు. ఈ తేడా కూడా తెలీనంత పొగరుగా వుంది నీకు. అసలు మొదటే చెప్పాను నేను, అస్తమానూ ఈ హోటళ్ళ తిండి నాకు నచ్చదు, సింపుల్‌గా అయినా సరే, ఇంట్లో వండిన భోజనమే నాకిష్టమని" అన్నాడు గిరి. అతని కోపం ఇంకా తగ్గలేదు.

నిజమే! పెళ్ళికి ముందే ఈ విషయం చెప్పేసాడు అతను ప్రీతికి. అయితే ముందు అలా అన్నా ఆతర్వాత మెల్లిగా అతనే మారతాడులే అనుకొంది ప్రీతి. కానీ అమె ఆశించినట్లు అతనేమీ మారలేదు. చాలామంది మగవాళ్ళు బయట తినటానికి సరదా పడతారు. అస్తమానూ ఇంట్లో వంటేనా అని విసుక్కుంటారు. అదేమిటో, గిరికి అలాంటి సరదాలేవీ లేవు అనుకొంటూ నిరుత్సాహపడుతూ వుంటుంది ప్రీతి. వీళ్ళిద్దరూ ఇలా వాదించుకుంటూ వుండగానే గిరి తల్లి మెల్లిగా అక్కడికి వచ్చి, "ప్రీతి ! నువ్వు ఇంకా వంట మొదలెట్టినట్లు లేదు. వంకాయ కూరకి తరిగి వేసి కుక్కరులో అన్నం పెట్టాను" అంది. గిరి కోపంగా అక్కడ నుండి వెళ్ళిపోయాడు. ప్రీతి ఏమీ మాట్లాడలేదు. ఆపెద్దావిడ వీళ్ళిద్దరి ఘర్షణని గమనించిందో లేదో, బయటికి మాత్రం ఏమీ అనలేదు.

ఒక వారం తర్వాత ఒకరోజు గిరి అన్నాడు ప్రీతితో, "వచ్చే శనివారం మంచి రోజని అమ్మ చెప్పింది. మాచెల్లెలుని ఆరోజు పురిటికి తీసుకురావాలిట. పసుపు కుంకం అవీ ఇవ్వటానికి నువ్వు కూడా రావాలి" అన్నాడు. "అవును అత్తయ్య చెప్పారు. వెళదాం ఇద్దరం" అంది ప్రీతి. పైకి అలా అంది కానీ ఈ బాధ్యతలన్నీ నిర్వర్తించాలంటే విసుగ్గా వుంది ఆమెకి. ఆమె పెళ్ళి అయిన తర్వాత తెలిసినవారి చేత రికమెండు చేయించి మరిదికి వుద్యోగం వేయించారు. ఆడబడుచుకి మంచి సంబంధం వెదికి, బోలెడంత కట్నం ఇచ్చి ఘనంగా పెళ్ళి చేసారు. ఇప్పుడు మళ్ళీ ఆ అమ్మాయి పురిటి బాధ్యత. అది అయిన తర్వాత ఇంక మళ్ళీ మరిది పెళ్ళి బాధ్యత కాబోలు. ఇలా ఈ బాధ్యతలు ఒకటి తర్వాత ఒకటి ఇంక ఎప్పటికీ తరగవేమో అసలు. పెళ్ళికి ముందే గిరి ఈ బాధ్యతలన్నిటిని గురించి దాపరికం ఏమీ లేకుండా అన్నీ వివరంగా చెప్పాడు. అప్పుడన్నింటికీ సరే అని ఒప్పుకున్నా ఇప్పుడు విసుగ్గా వుంది ఆమెకి. వాళ్ళ ఫామిలీలో అందరూ చాలా close గా వుంటారని, అందులో తండ్రి లేక పోవటం వలన పెద్ద కొడుకుగా తనకి కొంచెం బాధ్యతలు ఎక్కువని ఏదీ దాచకుండా చెప్పాడు గిరి. ఇప్పుడవన్నీ దయ్యాలలాగ కనిపించి భయపెడుతున్నాయి ప్రీతిని. అందులోనూ తను గాఢంగా కోరుకున్నట్లు ఒక బిడ్డ అంటూ వుంటే అప్పుడు పరిస్థితి వేరుగా వుండేది. బరువునీ, బాధ్యతలనీ మోసే శక్తి వచ్చి వుండేది ఆమెలో. కానీ అది జరగక పోవటంతో ఆమె విసుగు ఇప్పుడు పది రెట్లు ఎక్కువైనట్లుగా వుంది. సాధారణంగా మగవాళ్ళు పెళ్ళి అయిన తర్వాత మారతారు. మరీ పెళ్ళాం అంటే బెల్లం, తల్లితండ్రులు అల్లం అన్నట్లు కాకపోయినా, తల్లితండ్రులు, తోబుట్టువుల కంటే పెళ్ళాం పిల్లలకి ఎక్కువ చేరువ అవుతారు అని అంటారు. మరి గిరిలో అలాంటి మార్పు ఏదీ రాలేదే అని ఆమె ఆశ్చర్యపోతూ వుంటుంది.

అనుకున్నట్లుగానే గిరి చెల్లెలు పురిటికి రావటం, బిడ్డ పుట్టిన మూడు నెలల తర్వాత ఘనంగా చీర, సారెతో అత్తవారింటికి వెళ్ళటం జరిగిపోయాయి. ప్రీతి, గిరిల గిల్లి కజ్జాలు మాత్రం ఏమీ తగ్గలేదు. ఒక సారి అతని ఇష్టప్రకారం, ఇంకొకసారి ఆమె ఇష్టప్రకారం పనులు జరిగి పోతూవున్నా ఇద్దరి మధ్యా ఘర్షణ మాత్రం అస్సలు తప్పటంలేదు. ఈ చిన్నచిన్న కీచులాటలకి ఇద్దరూ అలిసిపోతున్నారు. ఎవరి అభిప్రాయం ఎవరూ మార్చుకోరు. కనీసం మన ఆలోచన తప్పేమో, అవతలివారి వాదన సమంజసమేనేమో అన్న ఆలోచన కూడా వాళ్ళకి రావటంలేదు. నాలుగయిదుసార్లు గిరికి అమెరికాకి వెళ్ళే అవకాశాలు వచ్చినా, పూర్తిగా తృప్తికరంగా లేవని అతను వాటిని వదులుకోవలసి వచ్చింది. గిరి, ప్రీతి, ఎవరికి వారే వారివారి కోరికలు తీరటం లేదని అసంతృప్తిగా, నిరుత్సాహంగా వున్నారు. ఆ desperation, frustration అంతా ఒకరి మీద చూపించుకోవటం, దాంతో మళ్ళీ దెబ్బలాటలు, అశాంతి, అసంతృప్తి పెరిగిపోవటం - ఇలా దినదిన గండం నూరేళ్ళాయువు లాగా గడచిపోతున్నాయి వాళ్ళిద్దరి రోజులు.

ఒకం ఆదివారం ప్రీతి తన స్నేహితురాలి దగ్గరికి వెళ్ళింది. గిరి మెల్లిగా టి.వి. చూస్తున్న తల్లి దగ్గరికి వచ్చాడు. "అమ్మా" అన్నాడు మెల్లిగా తలెత్తి చూసిన ఆవిడకి తెలిసిపోయింది గిరి ఏదో మాట్లాడటానికి ప్రత్యేకంగా తన దగ్గరికి వచ్చాడని. "ఏమిటి బాబూ!" అంది ఎంతో ప్రేమగా. "ప్రీతి విషయమేనమ్మా! పెళ్ళయిన ఈ నాలుగేళ్ళూ బాగానే జరిగిపోయాయి. కానీ ఈ మధ్య, ఏమిటో. ప్రతీదానికీ పోట్లాడుతుంది. ఏ సినిమాకి వెళ్ళాలి అన్న చిన్న విషయం నుండీ వుద్యోగం మారాలా వద్దా అనే వాదనే! ఏదీ smooth గా జరగదు. విసుగ్గా వుంది నాకు" మెల్లిగా అన్నా అతని గొంతులో విసుగు స్పష్టంగా ధ్వనించింది.

గిరి తల్లి టి.వి. తీసేసింది. అతను చెప్పేదంతా అతి శ్రద్ధగా వింది. "గిరి! భార్యాభర్తల మధ్య అభిప్రాయ భేధాలు చాలా సహజం. ఆమాటకొస్తే అసలు ఈ ప్రపంచంలో ఏ ఇద్దరి మనుషుల

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

అభిప్రాయాలూ అన్ని వేళలా అన్ని విషయాలలోనూ ఒకేలా వుండవు. కానీ అలా అని ఇంక ప్రతి చిన్న విషయానికీ కొట్టుకుంటూ వుంటే ఇంక జీవితం సాగించలేము. కొన్ని సార్లు నువ్వు తగ్గాలి. ఇంకొన్నిసార్లు ప్రీతి తగ్గాలి. నేనే గెలవాలి, నా మాటే జరగాలి అని మొండిగా వుంటే సమస్యలు తప్పకుండా వస్తాయి. చిన్నవైనా, పెద్దవైనా ఎక్కడ మీ ఇద్దరికీ తేడా వస్తోందో గమనించు. ఆతర్వాత నింపాదిగా మీరిద్దరూ అన్ని విషయాలూ చర్చించుకోండి. ఏ relationship లో అయినా communication చాలా ముఖ్యం. ముఖాముఖీ మాట్లాడుకుంటే ఏదో ఒక పరిష్కారం దొరక్కపోదు. నాకు తెలిసినంతవరకూ ప్రీతి తెలివైన పిల్ల, అవివేకి కాదు" అంది ఆవిడ.

"ఏం తెలివో ఏమో! నేనెప్పుడైనా మాట్లాడదామని మొదలెడితే అది పోట్లాటలోకి మారి, అసలు విషయం అడుగున పడి, వాదన పక్క దారులు తొక్కి, అనవసర మాటలు అనుకునే పరిస్థితి కలుగుతోందే తప్ప సరైన meaningful discussion జరగటం లేదు. దీనివలన వున్న సమస్యలు తీరటంలేదు సరికదా, లేనివి, కొత్తవి సమస్యలు మరిన్ని పుడుతున్నాయి. మొదటికే మోసం వస్తోంది" desperate గా అన్నాడు గిరి.

పోనీ అలాంటప్పుడు నువ్వే కాస్త తగ్గు. ఆఅమ్మాయి చెప్పినట్లు వింటే నిజంగానే బాగుంటుందేమో కొంచెం ఆలోచించు. జీవితం ప్రశాంతంగా, రోజులు సంతోషంగా గడిచి పోవాలే కానీ కాస్త నువ్వు తగ్గితే నష్టం ఏముంది బాబూ! నాలుగు సార్లు నువ్వు అలా adjust అయితే అయిదోసారి ఆఅమ్మాయే దిగి వస్తుంది. ఇంక నీకు సరిపెట్టుకోవాల్సిన అవసరమే వుండదు. అలా ఓడిపోయి గెలవటానికి ప్రయత్నం చేయరాదూ? సంసారంలో సంతోషం, ప్రశాంతత ఇద్దరికీ కావాలి కదా!" చాలా నెమ్మదిగా, ప్రేమగా అన్నది ఆవిడ. "అప్పుడు ఇంకా నెత్తికెక్కి తాండవం చేస్తుంది. ప్రీతి సంగతి నీకు పూర్తిగా తెలీదమ్మా! మంచితనాన్ని చేతకానితనంగా, నిదానాన్ని చవటతనంగా చూస్తుంది తను" విసుగ్గా అన్నాడు గిరి. స్వానుభవం అతని గొంతులో వినిపించింది.

"గిరీ! ప్రీతి గురించి నువ్వు ఇలా అనటం చాలా ఆశ్చర్యంగా వుంది. ప్రీతి చాలా మంచిది. మా ఇద్దరి అభిప్రాయాలూ, స్వభావాలూ ఒకటే, మేం ఇద్దరం పెళ్ళి చేసుకోటానికి నిశ్చయించుకున్నాం, ఈ పెళ్ళి వల్ల మేం ఇద్దరమే కాకుండా మనందరి కుటుంబాలు కూడా సంతోషంగా వుంటాయన్న నమ్మకం మా ఇద్దరికీ వుంది అని నాలుగేళ్ళ క్రితం అన్నది నువ్వేనా?" తల్లి సూటిగా అడిగేసరికి ఒక్క క్షణం సిగ్గుపడ్డాడు గిరి. వెంటనే సమాధానం ఏం చెప్పాలో తెలీక తికమక పడ్డాడు.

"గిరీ! చాలా వరకు ప్రేమ వివాహాలు fail అవటానికి కారణం ఏమిటో తెలుసా? ప్రేమ వివాహాల్లో ఒకరంటే ఒకరికి expectations చాలా ఎక్కువగా వుండటం వలనే. ఒకరి గురించి ఇంకొకరికి బాగా తెలుసని, ఒకరి మీద ఇంకొకరికి చాలా ప్రేమ వుందని, ఆప్రేమ వలన ఏ త్యాగమైనా చేయటానికి ఎదుటివారు అనుక్షణం సిద్ధంగా వుంటారనీ ఆశిస్తారు. అవన్నీ నిజం కాదన్న చేదు రుచి తెలియగానే, ఇదుగో, మీ ఇద్దరిలాగా తల్లక్రిందులవుతారు. ఇది పెద్దవాళ్ళు కుదిర్చిన పెళ్ళిళ్ళలో అంతగా వుండదు. ఎందుకంటే కనీసం initial selection పెద్దవాళ్ళు చేస్తారు కాబట్టి, మీలాంటి వుడుకు రక్తం వారికి వుండదు. ముందుచూపుతో మనుషుల స్వభావాలను సరిగ్గా అంచనా వేయగలరు కాబట్టి. పోనీలే, ఇప్పుడవన్నీ ఎందుకు కానీ, అన్నీ మరిచిపోయి నువ్వు adjust అవటానికి ప్రయత్నం చేయరా. ఈ ప్రపంచంలో చాలామందికి లేని మంచి వుద్యోగాలు, సంపాదనలు, వసతులు, సుఖాలు ఎన్నో మీ దగ్గర వున్నాయి. అయినా ఇంకా ఏదో లేదు, ఏదో కావాలి అన్న తపన. అది అందలేదు, ఇది దగ్గరలేదు అన్న అసంతృప్తి - ఇవన్నీ మానేయండి. చక్కగా తృప్తిగా, ఆనందంగా వుండండి" అంది ఆమె. ప్రపంచాన్ని చూసిన అనుభవం, వయసు తెచ్చిన వివేకం ఆమె మాటల్లో వినిపించాయి. అమ్మ పెద్దగా చదువుకోక పోయినా ఎంత కరెక్టుగా చెప్పింది అనుకున్నాడు గిరి. నిజమే! పెళ్ళికి ముందు పరిచయంలో ఒకరి గురించి ఒకరికి బాగా తెలుసని అనుకున్నారు ఇద్దరూ. అక్కడికీ తన బాధ్యతలు, నిర్ణయాలు, ఆశలు అన్నీ వివరంగా చెప్పా ప్రీతికి. అప్పుడేమో అన్నింటికీ సరే అని ఒప్పుకుంది.

మరిప్పుడు ఈ అసంతృప్తి ఎందుకు? ప్రీతికి తన పేరుకి తగ్గట్టు రోజురోజుకీ కోరికలు మారిపోతున్నాయి. ఊసరవెల్లి లాగా రకరకాల రంగులు మారుస్తూ చివరికి మొత్తం మనిషే మారిపోయింది అనుకున్నాడు గిరి బాధగా. సరిగ్గా అదే సమయంలో ప్రీతి తన వివరంగా చెప్పిన మాట నిజమే! వాటిల్లో కొన్ని తన స్నేహితురాలితో చెపుతోంది. "పెళ్ళికి ముందు ఈ విషయాలన్నీ నచ్చకపోయినా. ఏవో కొన్ని నచ్చని విషయాలకోసం మొత్తం మనిషినే వదులుకోవటం ఇష్టం లేక అన్నింటికీ సరే అన్నాను. పైగా క్రమంగా తను మారతాడని ఆశించాను. కానీ నాకేం తెలుసు తనలో ఇంత మొండితనం దాగివుందని? మనిషన్న ప్రతీవారికి మార్పు సహజం అంటారు. కానీ గిరి, తన పేరుకి తగ్గట్టే, ఒక రాయి. ఏ విధమైన చలనమూ, మార్పు లేని ఒక పెద్ద బండరాయి" చాలా కక్షగా అంటోంది ప్రీతి.

ఆమొగుడేమో తన పెళ్ళాం మారిపోయిందని బాధపడుతున్నాడు. ఈ పెళ్ళాం ఏమో తన మొగుడు మారలేదని బాధపడుతోంది. ఇలా పరిస్థితులను బట్టి ఒక్కొక్కసారి మారినా, మారకపోయినా కూడా తంటాగానే వుంటుంది సుమా!

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

## RAJEEV K. UPADYA, DMD

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

- కొమరవోలు సరోజ

పెద్దరెడ్డిగారింట్లో పెళ్ళంటే మాటలా! అందుకే మరి భారీ ఎత్తున ఏర్పాట్లు జరిగాయి. వైభవం గురించి ఇక చెప్పేపనే లేదు. బేండుమేళం, సన్నాయి, నాదస్వరం పెళ్ళికొడుకు కార్లో కాలు కింద పెట్టకుండా, అందంగా అలంకరించిన తెల్ల గుఱ్ఱం, రథంలా అలంకరించిన కళ్యాణమంటపం, అర్జునుడికి సారథ్యం వహిస్తున్న శ్రీ కృష్ణ భగవానుడి పోజులో పురోహితుడు అనంతకృష్ణశాస్త్రి, తన కంచు కంఠంతో ప్రవర చదువుతున్నాడు.

పెళ్ళికూతురు 'జెసికాదేవి' క్రిస్టల్ పూలతో అలంకరించిన పల్లకీలో నుంచి దిగి గౌరీ పూజకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మందారవనంలో కూర్చుని పూజ మొదలు పెట్టింది. మొదట కుంకుమ పూజ, తరువాత నిజ పుష్పాల పూజ, ఆ తరువాత వెండిపూలతోను, బంగారు పూలతోనూ, చివరిగా డైమండు పూలతోనూ కనీవినీ ఎరుగనంతటి శ్రద్ధతో పూజ చేస్తోంది.

ఎటుచూసినా ఆనందం, హడావిడి, ఉరుకులూ , పరుగులూ, తినటం, తాగడం ఇండియాలోనే అనుకుంటే, ఇక్కడ ఇంకా కోటిరెట్లు ఎక్కువగానే ఉంటోంది. మనల్ని అంతంత మాత్రమే పట్టించుకోవడం. మనం శ్రమ పడటం, మన ఒళ్ళంతా పిండిపిండి కావటం మాత్రం తప్పటం లేదు. నాదుంప తెగిపోతోందనుకో. మొదట పాకం పట్టారు. పిండి పల్చగా ఉందని మళ్ళీ రకరకాల పిండ్లు కలిపారు. అప్పుడూ సరిగ్గా లేదంటూ మిక్సీలో వేసారు. ఆ తర్వాతేమో జిప్ లాక్ బేగ్ మీద పడేసి ఒత్తిఒత్తి నా ఓపికనంతా హరించి, నూనెలో పడేసి వేయించారు. కనీసం నెయ్యి కూడా కాదు. అందుకే నాకు ఒళ్ళు మండిపోయి, హాయిగా విరిగి కూర్చున్నాను. ఇక నాజోలికి రారులే అని సంబరపడిపోయాను. అయినా వీళ్ళెక్కడి మనుష్యులు బాబూ! ఇండియానుంచి తెచ్చిన రోలుంది కదా అని ఆ రోట్లో పడేసి తొక్కి పడేసారు. అంతకు ముందేగా ఆ నూనెలో పడి విరిగాను. అయినా జాలి లేకుండా క్లీన్ చేసాలే అంటూ మళ్ళీ అదే నూనెలో వేశారు. మరి నాకన్నా సిగ్గుండాలిగా! అందుకే ఇక విరగటం మానేశాను.

సరే కదా అనుకున్నాను, పోనీ ఈ విదేశంలో నైనా నా బాధ తప్పుతుందేమోనని! దేవుడు దయతల్చినా పూజారి అనుమతివ్వడన్నట్టుగా హైదరాబాదునుండి తెచ్చిన అందమైన రెండు వెండి పలకల మధ్య నన్ను పడేసి నొక్కి నొక్కి నా ఊపిరి తీసారు. నన్నేకాదు నా కుటుంబ సభ్యుల్నీ, బంధుమిత్ర సపరివార సమేతంగా అందర్నీ గట్టిగా వాళ్ళ శక్తి కొద్దీ నొక్కి పడేసారు. మాకేమన్నా అందం తక్కువా? రుచి తక్కువా? అయినా మమ్మల్ని ఎక్కడా డిస్ప్లే చెయ్యలేదు, సరికదా! ఆ స్టీలు డబ్బాల్లో పడేసి స్టోర్ రూము లో పెట్టారు జైల్లో పెట్టినట్లుగా. ఇదిగోనండి ఒక్క ముక్క తినండంటూ ఎవరికో తుంచి ఇచ్చిందా ఇల్లాలు. "అయ్యో మేమిలాంటివి తినం" అంటూ గార్బేజిలో పడేసిందా గెస్టు. దాంతో నా మనసు వెయ్యి ముక్కలైంది. కానీ ఏమీ చెయ్యలేను. ఇంకో ఇల్లాలేమో నన్ను మొత్తంగానే పారేసింది. ఆ గిల్టునగలు పెట్టుకున్న గృహిణి దాని నెత్తి మీద తాటికాయంత ముడి. . . . చూస్తుంటే నా కోపం తారాస్థాయికెళ్ళిపోతోంది!

"ఆగు ఆగు అరిశక్కా"! నన్నేదో అందలం ఎక్కించినట్లు నువ్వు తెగ ఫీలైపోతున్నావే! నన్ను మాత్రం ఫుడ్ ప్రాసెసర్లోనూ, వెట్ గ్రైండర్ లోనూ పడేసి రుబ్బి రుబ్బి నా ప్రాణం ఆరుస్తున్నారు. అంతటితో ఏం ఆగటం లేదుగా! ఇంతంత పెద్ద చిల్లులు పెట్టి నూనెలో పడెయ్యటం లేదా! నాకు మాత్రం మనసు నొచ్చుకోదా! ఎటొచ్చీ కాస్త డిస్ ప్లే చేస్తారనుకో. అయితే ఒకందుకు మాత్రం నాకు సంతోషంగా వుంది. చిన్నపిల్లల దగ్గరనుంచీ అందరూ నన్ను కావాలనే అంటారు". బొడ్డువడ చెల్లెలి ఉవాచ.

ఒసే ఆగండే! నాగతేమిటో తెలీదా మీకు! ముందు పిండి కలపటం. కారప్పూస గొట్టాల్లో పడేసి నొక్కటం, తరువాత రోట్లో పడేసి దంచటం, మళ్ళీ పాకంలో వెయ్యటం, మళ్ళీ దంచటం, అప్పుడు కానీ నాకో ఆకారం రానివ్వరు. బందరు లడ్డూ, తొక్కుడు లడ్డూ అంటారు కానీ నన్నెవ్వరూ మెచ్చుకోరు. ఏదో నాంకే వాస్తే అన్నట్టుగా ఏదో లెక్కకి తక్కువ కాకుండా ఓ మూల పడేస్తారు. నన్ను అందంగా అలంకరించటం లేదు, తినటం లేదు, పారెయ్యటంకూడా లేదు. నేనేదో అంటరాని దాన్ననుకుంటారేమో! నా పక్కనున్న వాళ్ళందరికి హలో చెప్పి. . . . .భలేగా ఉన్నారని పొగిడి చక్కగా రుచులు చూస్తారు. నాదగ్గరికి వచ్చేసరికి. . . . . . ఉయ్ అర్ ఫుల్ అంటూ గిరుక్కున తిరిగి వెళ్ళిపోతారు" .

"నన్ను మాత్రం ఇష్టపడిపోతున్నారేంటి! ఈ విదేశాల్లో టూ బిగ్ అంటూ ముక్కలు చేసి ఒక ముక్క తిని పది ముక్కలు పారేస్తారు. మనందరి కథలింతేలే. . . . అదృష్టమంతా వీళ్ళది. అదిగో అక్కడ గుమిగూడారు జనం. రస్ మలై, రస్‌గుల్లా, బాదుషా, గులాబ్‌జాం, కేక్, జిలేబి వచ్చారుగా మన పోటీదార్లు ఉత్తరభారతదేశంనుంచీ. ఈ సరుకు వల్లేగా మన స్వంత వాళ్ళే మనల్ని చులకన చేసి . . . . చిన్నచూపు చూడటం. వీరికేమో పైపై షోకులెక్కువగా! అందుకే ముందు పెద్ద పీట వీరికి" తన గోడు వెళ్ళబోసుకుంది కజ్జికాయ వదిన.

"ఇంక ఆపుతారా మీరు అమ్మాయిల్లారా! మనమే ఇట్లా అనుకొని బాధపడితే ఎట్లా? ప్రతి వాళ్ళకీ ఏవో కష్టాలు ఉంటూనే ఉంటాయి. అంత మాత్రాన ఎక్కడికి పోతాం? మనకు లభించిన దాంతో తృప్తిపడాలి. నన్ను మాత్రం ముందుగా బూందీ దుయ్యటం లేదా! పాకంలో పడేసి నన్ను చేతుల్తో గట్టిగా నొక్కటం లేదా!"

"ఆ . . .చెప్పావులే బూందీ తల్లీ మహా గీతోపదేశం. ప్రతీ వాళ్ళూ బూందిలడ్డు బూందీలడ్డూ అంటూ బ్రహ్మాండంగా తింటారు. నీకు రంగులేస్తుంటారు ఉత్తరం వాళ్ళు. దక్షిణం వాళ్ళూ కాస్త కాస్త తేడాతో అందరూ బూందిలడ్డు చేస్తుంటారు. కారబ్బూంది చేస్తారు. బూంది రైతా చేస్తారు. చక్కటి రంగు రంగుల ట్రేలో కంటికింపుగా తీరుస్తారు! నీకేం తల్లీ!" అనుకున్నారు వాళ్ళు మనసుల్లో. పాపం వాళ్ళు అనుకున్న దానికి తగ్గట్టే . . . . . .పెళ్ళి తరువాత అద్భుతంగా జరిగిన ఘనమైన విందులో . . . . వాళ్ళు చిన్నబుచ్చుకోక తప్పింది కాదు.

బూందీ లడ్డూ బుద్ధిశాలి మాత్రం అందరూ తనను మెచ్చుకుంటున్నందుకు, ట్రై చేస్తున్నందుకూ ఉప్పొంగిపోయింది.

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



Lowest Prices Around!

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

Free Estimates!

Quality Service!



www.globalmdservices.com

**Phone:** 732-616-5228
**Fax:** 253-660-5228
E-mail: victor.mitra@gmail.com



# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**

**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

# రైలు ప్రయాణం లో

**- వైదేహి శశిధర్**

ఇది కథ కాదు. ఇందులో పాత్రలు, సంభాషణలు, అపార్ధాలు, కొట్లాటలు, ప్రేమవివాహాలు ఇత్యాదులు లేవు. కేవలం జ్ఞాపకాల జాతర లో తప్పిపోయిన ఆలోచనా ప్రవాహానికి, అనుభూతికి రూపం ఇవ్వటానికి ప్రయత్నం మాత్రమే ఉంది.

నాకు బాగా గుర్తు. వేసవి శెలవులు అయిపోయి కాలేజీలు తెరిచాక తిరిగి విశాఖ వెళ్ళాల్సి వచ్చినపుడు చాలా కష్టం గా ఉండేది. నిన్ననే కదా నెలరోజుల శెలవలలో చేయాల్సిన పనులు, చదవాల్సిన పుస్తకాలు, తిరగవలసిన ప్రదేశాలు, అమ్మతో చేయించుకోవాల్సిన వంటలు, నాన్నగారికి చెప్పవలసిన కబుర్లు లిస్ట్ గా రాసుకుని ఉత్సాహపు రెక్కలు కట్టుకుని ఇంటి ముందర వాలింది! అప్పుడే శెలవలు అయిపోయాయా అని ఉసూరుమనిపించేది. ఇంత హడావుడిగా పరిగెట్టే కాలం మీద, అంత లోనే కాలేజీలు తెరిచేసిన ప్రిన్సిపల్ మీద కోపం వచ్చేది. అమ్మ జాగ్రత్తగా అరవైనాలుగు కవర్లలో చుట్టిపెట్టిన ఆవకాయపచ్చడి సీసాలు, రకరకాల స్వీట్లు, పాకెట్లు సర్దుకుంటో పైకి మామూలుగా ఉన్నట్లు నటిస్తూ ఇల్లు వదలి వెళుతున్న దిగులును వ్యర్ధమైన విసుగు గా మార్చుకుని ప్రయాణానికి తయారవటం ఇప్పటికీ గుర్తు.

ప్లాట్‌ఫాం మీద సిమెంట్ బెంచీ మీద కూర్చుని ఇంకా రాని రైలు కోసం ఎదురుచూస్తూ, సీక్రెట్ గా ఈరోజు రైలు రాకపోతే బావుండు లేదా రైల్వే సమ్మెలు జరిగి కొన్నాళ్ళు రైల్వే లు పనిచేయకపోతే బావుండు లేదా ఏ విద్యార్ధి సంఘాలో సమ్మె చేసి కాలేజీలు మరో నెలలో తెరిస్తే బావుండు లాంటి ఉబుసుపోని లోచనలు చేస్తూ ఉండగానే రాక్షసి లాంటి రైలు ఆరోజు మాత్రం టైముకి వచ్చి ఆగుతుంది.

మొదటంతా సామాను సర్దే ప్రకరణం, సీట్ వెతుక్కునే హడావుడి అవగానే అప్పటిదాకా ఆ కాసేపు వెనుకబడ్డ దిగులు మళ్ళీ వచ్చి హృదయవృక్షం మీద రెక్కలు విప్పుకుని వాలుతుంది. గొంతులో వెలక్కాయలాగా అడ్డుపడ్డ బెంగని కనురెప్పలని దాటుకుని రాకుండా జాగ్రత్త పడుతూ, బింకపు చిరునవ్వుని పెదవుల మీద బలవంతంగా అతికించుకుని తెచ్చిపెట్టుకున్న అతి ఉత్సాహంతో మా వాళ్ళందరికీ వీడ్కోలు పలుకుతుండగానే రైలు కదులుతుంది. కనుమరుగవుతున్న నా

ఆప్తుల రూపాలతో పాటు కదులుతున్న రైలులోంచి, దూరంగా ప్లాట్‌ఫాం మీద గుల్‌మొహర్ చెట్టుకింద సిమెంట్ బెంచీ మీద నన్ను నేను మర్చిపోయిన భావన.

నా ఆలోచనలతో సంబంధం లేకుండా రైలు బద్ధకం లేని కొండచిలువలా మలుపులు తిరుగుతూ వెళుతోంది. వంతెన మీద నుంచి వెళుతున్నపుడు గగ్గోలు పడిన పిచ్చివాడి కేక లాంటి ప్రతిధ్వనితో బ్రిడ్జి ఆపాదమస్తకం వణికిపోతుంది. కిటికీ లోంచి బైటకు చూస్తే మనసుకు ఊరటను కంటికి నందాన్ని కలుగ చేస్తూ ఇరుపక్కలా పచ్చని పంట పొలాలు. రైలుసాగే కొద్దీ క్రమంగా ఇంటిని వదలిన దిగులు స్థానంలో అయిదేళ్ళుగా అలవాటైన విశాఖ లో వెళ్ళగానే చెయ్యాల్సిన పనులు, నిర్వహించాల్సిన బాధ్యతలు, కలవ వలసిన స్నేహితుల వగైరా విషయాలు తాలూకు లిస్ట్ క్రమిస్తుంది. కిటికీ లోంచి చూస్తే ప్రకృతి ఎంతో హృద్యంగా ఉంది. పచ్చని పైర్లు, అక్కడక్కడా నిలిచిన వాన నీళ్ళు, దాటిపోయే కరెంట్ తీగలు, రైల్వే క్వార్టర్స్ ముందు ఆకు కనిపించకుండా విరగబూసిన గుల్‌మొహర్ చెట్లు, దబ్బ పండు లాంటి బిడ్డను ఎత్తుకున్న బరువుతో కొద్దిగా వంగి నిల్చిన పడుచు తల్లిలా, పండిన జీడిమామిడి పళ్ళ భారం తో గర్వంగా నేలకు వంగిన చెట్లు, తాపీగా బద్ధకంగా పచ్చిక మేస్తున్న ఆలమందలు ఒకదాని తరువాత ఒకటిగా కిటికీ స్క్రీన్ మీద ప్రకృతి ప్రాజెక్ట్ చేస్తున్న స్లైడ్స్ లా కదులుతున్నాయి.

దూరంగా పొలాల్లో పనిచేస్తున్న పల్లెపడుచులు!!! రంగు రంగుల దుస్తులతో అదోరకమైన వింత ఆకర్షణతో ఎర్రని చేనేత చీర, ఆకుపచ్చ రవిక, ముడిలో తురిమిన పచ్చని తంగేడు పూలు, నల్లని ముఖంలో తళుక్కుమనే తెల్లని పలువరస, రూపాయి కాసంత బొట్టు, చేతిలో వెదురు బుట్టని నడుముకు ఆనించుకుని కదిలిపోయే రైలుని చోద్యంగా చూస్తూ నిలుచున్న ఓ పల్లె పడుచు!! మూర్తీభవించిన తెలుగుతనంతో, అదోరకమైన అపాండిత్యపు జీరతో కూడిన ముగ్ధ సౌందర్యంతో తళతళా మెరిసే నండూరి వారి ఎంకిలా!!

మరికొంచెం దూరంలో భుజానికి వేలాడే పుస్తకాలసంచీలతో,

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

చేతిలో అమ్మ ఇచ్చిన లంచ్ బాక్స్ లతో పొలాల గట్ల వెంట చక చకా పరుగెడుతూ రైలు కనబడగానే ఆగిపోయి ఉత్సాహంగా చేతులూపే స్కూలు పిల్లలు!! నీలం తెలుపు యూనిఫాం లో పాలపిట్టల్లా మెరిసిపోతూ!!

మనసు బాల్యం వెంట పరిగెడుతుంది! వెన్నెలగువ్వ లాంటి పావురాయి రెక్క లాంటి బాల్యం! తలచుకున్న కొద్దీ మరీ ప్రియమైనది బాల్యం. బహుశా తిరిగి రానిది, పోగొట్టుకున్నది, గడచి పోయినది ఏదైనా ప్రియంగా అపురూపం గా ఉంటుందేమో! అమ్మా నాన్నల ప్రేమాభిమానాల రెక్కల క్రింద వెచ్చగా ఒదిగిన గువ్వ లాంటి బాల్యం!!

ఓపికగా పరిగెడుతున్న రైలు కిటికీ లోంచి చిలకాకుపచ్చ చీర కట్టుకున్న ప్రకృతి ఎంతో ఆహ్లాదంగా ఉంది. అసలు ఏదైనా దూరం నుంచి చూస్తేనే అందంగా ఉంటుందేమో! మనుషులు కూడా అంతే. దగ్గరికి వెళ్ళే కొలదీ వాళ్ళ మనసుల లోని చీకటి నీడలు, ఊడల మర్రిలా వేళ్ళూనిన అసూయా వృక్షాలు చూపులలో దాచుకున్నా దాగని ఈర్ష్య క్రూరత్వం ఇవేమీ దూరంగా ఉంటే తెలియవేమో! మానవ మనస్తత్వమే విచిత్రమైనది. అకారణంగా బాధిస్తుంది, బాధ పడుతుంది.

ఆత్రేయ గారు ఏదో పాటలో వ్రాసినట్లు, "ఎందుకు వలచేవో, ఎందుకు వగచేవో, ఎందుకు రగిలేవో, ఏమై మిగిలేవో" అన్నట్లు మనసు చాలా విచిత్రమైనది.

నా ఆలోచనలతో సంబంధం లేకుండా నిర్వికారంగా తనవిధి నిర్వర్తిస్తూ తన గమ్యం వైపు రైలు అవిశ్రాంతంగా పరిగెడుతూ ఉంది. ఓరకం గా చూస్తే జీవన ప్రయాణం కూడా రైలుప్రయాణం లాంటిదే. ఎక్కే వారు, దిగేవారు, అనుకోకుండా తారస పడే ప్రియబాంధవులు, స్నేహితులు, పరిచయస్తులు. ఏ మజిలీలో ఎవరు కలుస్తారో, ఎవరు ఎవరితో ఎంతవరకుకలసి ప్రయాణిస్తారో, ఎవరికీ తెలియని అందమైన రహస్యం. అయితే రైలు ప్రయాణంలో ఎవరి గమ్యం వారికి తెలిసినా, జీవనప్రయాణంలో మాత్రం గమ్యం తెలిసినట్లు భ్రమ కలిగించే మృగతృష్ణ. అందుకనేనేమో జీవనప్రయాణంలో అంతటి కర్షణ, గొప్ప సౌందర్యం, అంతకుమించిన కవిత్వం దాగి ఉన్నాయి.

**(ఈమాటసౌజన్యంతో)**

# This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

## SERVICES

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054





## అర్చన

\- యాళ్ళబండి పార్వతి

ఆకలి ఉన్నవారికి, అన్నము పెడితె, అదే దైవానికి నైవేద్యం
దాహం అన్నవారికి నీళ్ళు ఇస్తే, అదే దైవానికి అభిషేకం
నగ్న శరీరం కప్పేదానికి ఒక బట్ట ఇస్తే, దైవానికి పట్టు పీతాంబరం
భీతిని పోగొట్టి, ధైర్యమైన ఒక చిన్న మాట చెప్పితే,
అదే దైవానికి మంత్రార్చన
అపురూపమైన అందంగా తీర్చి దిద్దిన ప్రకృతిని చూస్తే
అదే భగవంతుని అతీత అనురాగప్రత్యక్ష సాక్షాత్కారాలు
వెలుగులు జిమ్మి, జీవం పోసి, పోషించె సూర్యదేవుడే
కళ్ళకు కనిపించే దైవం రూపం
చల్లని వెన్నెల కిరణాలు, అలవోకగా, అందంగా చిమ్మే
పూర్ణ చంద్రుడే, దైవ ప్రేమ కాంతులు
పూసే పువ్వులలో గాలికి అల్లల్లాడే ఆకులలో
కడలితరంగాలలో, హిమాలయ పర్వత రేణువులలో
పచ్చని పొలాల పైరులతో కనిపించే ఆనందభావాలే,
దైవానికి మంత్రపుష్పాలు
అక్కడిక్కడికి పరుగెత్తకండి. అటూ ఇటూ వెర్రి వాళ్ళలా వెతక్కండి.
మీహృదయ సింహాసనంలోనే అధిష్టించిఉన్న ఆదేవుణ్ణి తెలుసుకోండి.
ఆనంద తరంగాలలో ఉయ్యాలలూగండి.

# ఈతిబాధలులేని ఆంధ్రప్రదేశ్

-డా. గవరసాన సత్యనారాయణ

"టెర్రిబుల్ టూస్" లో ఉన్న ఇద్దరు మనుమలు (కవలలు), నడక నేర్చుకుంటూ లేచి, పడుతూ, లేస్తూ ఉన్న మూడో మనుమడితో, అమ్మాయి , అల్లుడు, శ్రీమతులతో హైదరాబాదు ఎయిర్‌పోర్టులో తెల్లవారుజామున, 20 గంటలు న్యూయార్క్ నుండి ప్రయాణం చేసిన తరువాత, అలసిపోయిన స్థితిలో దిగాము. విదేశీప్రయాణం సాగించిన చదువరులకు ఇందులో ఏమి విడ్డూరం కన్పించదు గదా! అయితే ఒడ్డు, పొడుగు ఉన్న (సంవత్సరం లోపు) మనుమడికి బేసినెట్ ఇవ్వటానికి ఎయిర్‌హోస్టెసులు ఒప్పుకోలేదు. నావడిలో కాసేపు, మరి కొద్దిసేపు అమ్మమ్మ, అమ్మ, నాన్న వడిలో, మనుమడు ఏడుస్తూ 20గంటలు కూర్చుని ప్రయాణం సాగించాడు. కవలలకు సీట్లు ఉన్నా, వాళ్ళు సీట్లలో కూర్చోలేదు. అల్లరి చేసి, అలసిపోయి, సర్దిన సీట్లలో నిద్రపోయారు. హైదరాబాద్ ఎయిర్ పోర్టులో లగేజీ కోసం గంట వేచి ఉండటం బాధాకరమైనా, గ్రీన్ చానల్ లో సామాన్లతో నిండిన ట్రాలీలను కూలీలతో తోయించు కుంటూ పోతున్నప్పుడు, కష్టమ్స్ అధికార్లు అడ్డుకోక పోవటం వల్లన సంతోషంగా బయటకు వచ్చాము. ప్రీపెయిడ్ టాక్సీలలో హోటలుకు చేరుకున్నాము. "24 గంటలు వేడి నీళ్ళు ఇస్తాం" అన్న హోటలులో వేడి నీళ్ళు రాలేదు. రెసెప్షన్ కు ఫోను చేస్తే "ఎక్కువ సేపు నీళ్ళను రన్ చేయాలండి" అని అనునయింపు. హుస్సేన్ సాగర్ నిండేలా నీళ్ళను వదిలినా కుళాయి నుండి వేడి నీళ్ళు రాలేదు. కంప్లెయింట్ చేస్తే "రూమ్ బాయ్" వచ్చి కుళాయిలు చెక్ చేశాడు. "ఇప్పుడు తెల్లవారుజాము కదండి. పొద్దున్నే నీళ్ళు వస్తాయి" అని చెప్పి వెళ్ళిపోయాడు. రోజుకి 3వేల రూపాయిలు ఒక గదికి బాడుగ చెల్లించిన హోటల్లో వేడినీళ్ళ కరువు ఉంది. అందుకే మిత్రులు "అయిదు తారల హోటలుకు పొండి" అని చెప్పినా మేము వినలేదు. అందుకనే "పోగాలము దాపురించిన వారు" అన్న సామెత పుట్టింది.

గౌతమి ఎక్స్ ప్రెస్ రైలులో కాకినాడ చేరుకున్నాం. రైలు ఎక్కేముందు ఎక్సెస్ లగేజిని బుక్ చేయటానికి రెండుగంటలు ముందే రైల్వే వారి (లగేజీ) పార్శిల్ బుకింగ్ ఆఫీసుకు చేరుకున్నాం. రైల్వే కూలీలు లగేజిని తూచి ఎంత బరువుకు మేము ఎక్సెస్ ఛార్జీ పే చెయ్యాలో చెప్పారు. లైనులో నిలబడి, పావుగంట తరువాత, బుకింగ్ క్లార్కుకి నింపిన ఎక్సెస్ లగేజి అప్లికేషన్ ఫారమును ఇచ్చాను. ఆయన బయటకు వచ్చి లగేజిని చూసి "వీటన్నటిని గన్నీ బేగ్స్‌లో పెట్టి కుట్టాలి" అన్నాడు. షాక్ నుండి తేరుకోక ముందే రైల్వే కూలీలు కంగారు పడకండి సాబ్. బయట బయట గోనెసంచులు కుట్టేవాళ్ళు ఉన్నారు" అని చెప్పి ట్రాలీలో లగేజిని గోనె సంచులు కుట్టే స్థలానికి తీసుకు వచ్చారు. సేమ్‌సెనైట్ సూట్ కేసులు, పిల్లల బట్టలు, డయపర్లు ఉన్న అట్టపెట్టెలను చూసి "అయిదువందలు ఇవ్వండి, అయిదు నిమిషాలలో గోనె సంచులు కుట్టేసిస్తాం. లగేజిని బండిలో ఎక్కేలా చూస్తాం" అన్నారు సంచులు కుట్టే కార్మికులు. నాలుగు వందలకు ఒప్పించిన తరువాత నాలుగు పీసెస్ లగేజిని చిరిగిపోయి శిథిలావస్థలో ఉన్న గోనె సంచులలో ఎక్కించి, చకాచకా కుట్లు వేశారు. గోనె సంచులలో ఉన్న లగేజిని మళ్ళీ పార్శిల్ బుకింగ్ కౌంటరు దగ్గర పెట్టి, బుకింగ్ క్లార్కును చూచుటకు లైనులో నిలబడ్డాను. "లైను" అంటే తిన్నగా ఉంటుందని, షార్టెస్ట్ డిస్టెన్స్ బిట్వీన్ టూ పాయింట్స్ అని ఊహించుకోకండి. ఈ లైను "తేనె తీగల తుట్ట" వలె ఉంది. నాకు ముందు ముగ్గురు, వెనుక నలుగురు. కుడిప్రక్కన ఇద్దరు, ఎడం ప్రక్కన ముగ్గురు కలసి నన్ను "సేఫ్"గా ముందుకు కిటికీ దగ్గరకు తోసారు. డబ్బు చెల్లించి రశీదు తీసుకున్న తరువాత, మామూలు తీసుకుని, గోనె సంచులపై నంబర్లు, కాకినాడ స్టేషన్ (టౌన్) కోడ్ రాశారు. ట్రాలీలో తీసుకుని వెళ్ళి లగేజి కంపార్టుమెంటులో ఎక్కించారు. అమ్మయ్య "లగేజి పర్వం" అయిపోయిందని సంతోషించాను.

ఉదయమే కాకినాడ టౌన్ స్టేషన్ లో దిగాము. ఎ.సి. కంపార్ట్ మెంటులో పిల్లలు హాయిగా నిద్రపోయారు కాబట్టి నవ్వు ముఖాలతో దిగి, కారు ఎక్కారు. లగేజిని ఎక్కడ దింపారో అని ప్లాట్ ఫారమ్ పొడుగునా వెదుక్కుంటూ నడిచాను. నామార్నింగ్ వాక్ అయిపోయింది కాని, లగేజి కన్పించలేదు. పార్శిల్ రసీదు చూపించి, పార్శిల్ క్లార్కును "ఏదండీ? మా లగేజి? అని అడిగాను. "అయ్యా, మీ లగేజి కాకినాడ పోర్టు స్టేషనుకు పోయింది. మధ్యాహ్నం సర్కార్ ఎక్స్ ప్రెస్ లో పోర్టు స్టేషన్ నుండి టౌన్ స్టేషన్ కు వస్తుంది. అప్పుడు రండి" అని చెప్పారు. "లగేజిని గొల్లప్రోలు గ్రామానికి తీసుకుని వెళ్ళాలి. లగేజిని తీసుకుని వెళ్ళుటకు వేన్ ను బాడుగ ఇచ్చి కుదుర్చుకున్నాం. మధ్యాహ్నం వరకూ ఆగితే వేన్ కు వెయిటింగ్ ఛార్జి అనవసరంగా ఇవ్వాలి. ఏదైనా ఉపాయం చెప్పండి" అని అడిగాను. పార్శిల్ క్లార్కు కరుణామయుడు. మా సమస్యను అర్థం చేసుకుని పోర్టు స్టేషనులో ఉన్న పార్శిల్ క్లార్కు కి ఫోన్ చేసి మా లగేజిని విడుదల చెయ్యమని చెప్పి, చీటీ రాసి ఇచ్చాడు. లగేజ్ కోసం కుదుర్చుకున్న వేన్ లో పోర్టు స్టేషనుకు పోయి మా లగేజిని తీసుకున్నాను. కాకినాడ టౌన్ స్టేషన్ కు బుక్ చేసిన లగేజి పోర్టు స్టేషనుకు ఎందుకు పోయింది? దీనికి

**This page is sponsored by**

**COSMIC Stone & Tile Outlet**

Warehouse Outlet – Factory Direct to You
Open Saturday 10 AM – 2 PM
475 Jersey Ave
New Brunswick, NJ 08901
Phone: 732-828-0100
Fax: 732-828-6162
E-mail: sales@stoneandtileoutlet.com
www.stoneandtileoutlet.com

Your one-stop shop for all of your floor & wall needs at warehouse outlet prices.
Granite – Marble – Porcelain – Slate – Ceramic – Onyx – Travertine – Tumbled Stones – Jerusalem Gold
Large inventory of slabs and tiles - 50,000 sq. ft. warehouse - 2000 sq. ft. showroom – hundreds of colors and styles

సమాధానం గౌరవనీయులు రైల్వే మంత్రి లాలు ప్రసాద్ గారు చెపుతారు కాబోలు. దృఢమైన సేమ్ సెనైట్ సూట్ కేసులకు చిరిగిపోయిన గోనె సంచులు రక్షణ ఇస్తాయా? రైల్వే మంత్రిగారే చెప్పాలి సమాధానం.

గొల్లప్రోలు చేరుకున్న రెండోరోజున తుఫాను వచ్చింది. మూడు రోజులు ఎడతెరిపి లేని వర్షం. కరెంటు లేక పోవటం, ఇంటిచుట్టూ నీరు చేరడం "కైట్రీనా" గుర్తుకు వచ్చింది. తుఫాను బాధితులుగా (ఆగష్టు నెలారంభంలో) పదిరోజులు బాధ పడ్డాం. దోమలకు విందు, చికెన్ గన్యా జ్వరానికి ఆహ్వానం ఇచ్చాం.

గ్రామంలో నీరు కలుషితమవ్వటం వల్లన, నీరు బురదగా ఉండుటవల్లన స్నానాలకు ఇబ్బంది కలిగింది. 25 లీటర్ల బాటిల్‌తో "తాగునీటిని" ఐ.యస్.ఐ. మార్కు ఉన్న దానిని కాకినాడనుండి తెప్పించుకుంటున్నాం. కరెంటు కోత పల్లెల్లో అధికంగా, అమితంగా, అన్ ఎనౌన్స్ డ్ గా సాగుతోంది. పిల్లలయిన మనుమలు అర్ధరాత్రి కరెంటు పోయినప్పుడు గల్లున గోలు పెడుతున్నారు. పధ్నాలుగు వేల రూపాయిల ఖరీదుగల "ఇన్వర్టరు సిస్టమ్" ను వాడినా ఫలితం లేదు.

నెలా పదిహేను రోజులలో అయిదు సార్లు "ఇన్వర్టరు"ను మర్చాం. ఒక ఇన్ వర్టరు "లోడు" ఎక్కువై కాలిపోయింది. "ఇన్ వర్టర్లు" దొరుకుతున్నాయి కాని, వాటిని ఎలా బిగించాలో నడపాలో తెలిసిన టెక్నీషియన్స్ లేరు. నీ దగ్గర మల్టీ మీటరు ఉందా అని ఇన్ వర్టర్ టెక్నీషియన్‌ని అడిగితే "ఉందండి" అని చెప్పి "ఓల్టు మీటరు" ను చుపించాడు. ఎల్క్ట్రికల్ లోడు తెలియచెప్పే "ఏంపియర్ మీటరు" లేదేం అంటే, "అది అక్కరలేదండీ" అని దబాయింపు. టెక్నీషియన్ అన్ని బిగించి, సిస్టంను "ఆన్" చేసిన ఆరు గంటల తరువాత ఇన్వర్టరు నుండి పొగలు, మంటలు వచ్చి ఇన్‌వర్టర్ కాలిపోయింది. కరెంటు కోతనుండి తప్పించుకోవాలని కొన్నివేల రూపాయిలు వెచ్చించి "జనరేటర్" ను కొన్నాం. దీనితో ఎన్ని తిప్పలు పడాలో ఇంకా తెలియదు. "భారత్ వెలిగిపోతున్నది" అన భా.జ.పా. వారు గత ఎలక్షన్లలో చెపితే, "నిజమే సుమా" అని నమ్మాను. ఇప్పుడు వాస్తవం తెలిసింది. భారత్ లో వెలిగే బల్బులు ఉన్నా, వెలిగించడానికి కరెంటు లేదు. కరెంటు ఇవ్వాలన్న తహతహ నేతలకు లేదు. నేతలు "తినేతలు" గా ఉన్నంతకాలం కరెంటు కోత ఉంటుంది. "సూర్యుడు" తినడానికి మేతను నేతలకు ఇవ్వడు కాబట్టి "సోలార్ ఎనర్జీ" కి ఆదరణ లేదు.

ఇప్పుడు "గ్యాస్ కొరత" వచ్చింది. వండుకోవడానికి వంటగేస్ ఉండాలి కదా? "గేస్" లేనప్పుడు పేరున్న కాకినాడ రెస్టారెంట్ నుండి భోజనాల కేరేజి తెప్పించుకుంటున్నాం. గొల్లప్రోలు గ్రామంలో రెస్టారెంట్‌లు ఉన్నాయి కాని, శుభ్రం అంతంతమాత్రంగా ఉండుట వలన, తింటే కడుపు నొప్పి రావటం, విరోచనాలు కావటం వలన ధైర్యం చేసి భోజనం తెప్పించుకోలేక పోతున్నాం.

ఇన్ని ఈతిబాధలున్నా, మిత్రుల ప్రేమ పూరిత పలుకులతో, బంధువుల ఆదరణతో గొల్లప్రోలు గ్రామంలో జీవనం సాగిస్తున్నాం. గుడ్డిలో మెల్ల అంటారే, అలాగున మనుమలకు చందమామను చూపించి, "రావే చందమామా, రావే జాబిల్లీ" అనే పాట నేర్పాలని ప్రయత్నిస్తే ఆపాటను నేర్చుకోలేదు సరికదా, కొత్త పదాలు పలుకుతున్నారు. "కరెంటు పోయిన్ని" అని రెండు చేతులు తిరగా మరగా చీపే మనుమడు ఒకడు, "ఆన్ చేయి" అంటే ఫేన్ స్విచ్ ఆన్ చెయ్యమని కోరే మనుమడి మాటలతో "అమ్మయ్య వీళ్ళకు తెలుగు భాష వచ్చేస్తుందని" సంబర పడుతున్నాం. గొల్లప్రోలు గ్రామానికి పరిమితమైన "బాధలను" తొలగించాలి అని ఆలోచన ఉన్నా ప్రజలు సహకరిస్తారా? ఈతి బాధలులేని ఆంధ్రప్రదేశ్ అవతరణ ఎప్పుడో?



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a ***FREE*** Market Analysis....just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu.........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

**Professional Service**

**Plan your next trip with us!**

**Best Fares**

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# లీలా సంస్కృతి లేక మధురనాదం

- 'సాయిలక్ష్మి'

మధుర మనసంతా ముకుళించుకొని పోయింది. మూతిముడుచుకొని మూడువందల సార్లయినా గడియారం వంక చూసింది. పొద్దున్న పదిగంటలు కూడా కాలేదు. కనీసం ముప్ఫై సార్లయినా తలుపు తీసికొని బయటికి వెళ్ళి చూసి వచ్చింది. అంటే కాలు కాలిన పిల్లిలా. 'భర్త నాదం ఎప్పుడు బయటికి వెళ్లాడో తెలియనే తెలియదు. కూతురు సంస్కృతి రాత్రి ఇంటికి రానే లేదు. సెల్ ఫోనులు ఇద్దరివి ఆపు చేసినట్లున్నయి. ఎవరికైనా ఫోను చేద్దామంటే రాత్రి పార్టీలో అలసిపోయి ఇంత పొద్దున్నే నిద్ర లేచి ఉండరు. అయినా ఏమని తను అడుగుతుంది.?. .. సంస్కృతికి ఏమన్నా అయిందా?... అలా జరిగితే తనకు నాదం చెపుతాడు కదా? ... పార్టీలో తను సంస్కృతిని గురించి పట్టించుకోలేదు.. .అసలు సంస్కృతిని (కల్చరు) కూడా పట్టించుకోలేదు. అసలే తన మనసు అల్లకల్లోలంగా ఉంది. 'నాదం అమ్మాయి తరువాత వస్తుంది. స్నేహితులు దిగబెడతారంటే' సరేలే, అని సరిపెట్టుకొంది. నిన్నటి నుంచి తన ఆలోచనలు ఒకే ధోరణిలో ఉన్నయి. మనసులోని ప్రశ్న కు జవాబు దొరికే వరకు తనకు ఈ సంఘర్షణ తప్పదు. ఎక్కడ తప్పు జరిగింది? ....జరిగిందా? అలా నిన్నటి సంఘటనలు గుర్తుకు తెచ్చుకొంది.

**మధుర ఆలోచన:**

"సంస్కృతీ! సంస్కృతీ! " అని గట్టిగా అరచింది మెట్ల దగ్గర నుంచుని. మధురకు . . .'కమింగ్'..అని వినీ వినిపించని గొంతుతోపైనుంచి వినిపించింది. 'అబ్బ!వస్తున్నా దీంతో!! గంట నుంచీ తయారవుతోంది' అనుకొని విసుగ్గా చేతినున్న వాచీ చూసుకుంటూ బెడ్ రూములోని డ్రెస్సింగు టేబులు ముందు కూర్చుని అద్దంలో చూసుకుంది. తనను తానుచూసుకొని మధురంగా నవ్వుకొంది. తన నవ్వే తనకు ఆభరణం. దానికి తోడు తన అలంకరణ. తన కొత్తరకపు చీరెలు, నగలు అందరిని ఆకట్టుకొంటాయి. మెడలో వేసుకొన్న ముత్యాల జాలరులను ఒకసారి సర్దుకొన్నది. ఇంకోసారి పెదవుల మీద రంగు వేసుకొంది. 'అమ్మో! టైము అయిపోతోంది పార్టీకి! 'అని గబగబా లివింగ్ రూములోకి వచ్చింది. పెద్దమనిషి...'నాదం మొగుడుంగారు'...ఎప్పటిలా సూటు బూటు వేసుకొని పుస్తకము పట్టుకొని సోఫాలో కూర్చున్నారు. 'ఈయనకేం పట్టదు. 'జగన్నాథం.! జంధ్యం ఉన్నా లేక పోయినా జగమెరిగినవాడు. నిమిత్తమాత్రుడు. కానీ తన కోసము అతను పేరు మార్చుకొన్నాడు. 'జగ' తీసేసి 'నాదం' అని పెట్టుకొన్నాడు. అంటే 'మధుర నాదం'.ఈ దేశంలో ఎలాగూ 'థ' పలకలేరు కదా. అందుకని. 'నాదం' తో ఏదో చెప్పబోతున్న మధుర పైనుండి వస్తున్న సంస్కృతి హైహీల్స్ 'టకటక' చప్పుడు వినిపించింది. పైకి చూస్తూ కళ్ళప్పగించేసింది.

'అబ్బ! సుగంధాల సంస్కృతి ఎంత అందంగా ఉన్నది. తన ముద్దుల కూతురు. నుదుటి మీద చిన్న బొట్టుతో మెరుస్తున్న కళ్ళు, ఊగుతున్న పొడగాటి చెవి లోలాకులు పెదవుల రంగు తో పోటీపడుతూ, చందమామ దిగి వస్తోందా అన్నట్లున్న జర్దోసి గాఘ్ రా, జాకెట్టు, యువరాణి చేతుల మీద పలచని టిష్యూ చున్నీ, చేతులకు జాలరుల గాజులు, 'బాగున్నాను కదా 'అని అడుగు తున్నట్లున్న పెదవుల మీద జారే వెన్నెల చిరునవ్వు ఎంతందంగా ఉన్నది! 'అనుకున్న మధుర పెదవులపైన మధుర మందహాసం తొణికింది. ఆమె చూపులను సంస్కృతి పొట్ట మీద మెరిసే పౌడరు తళుకులు ఆకట్టుకున్నాయి కానీ ఆ క్షణంలోనే కనులు జుగుప్సతో ముడుచుకొని పోయాయి. జాకెట్టుకు గాఘ్రాకు ఎడం ఎనిమిది అంగుళాల పైనే ఉన్నది. బొడ్డులో చిన్న తళుకు మెరిసీ మెరిసీనట్లున్నది. ఊడడానికి సిద్ధంగా ఉన్నట్లున్న నడుం కింద ఉన్న గాఘ్రా– సినిమాల్లోని సితారాలని మించిపోయేటట్లున్నది. మనోహరంగా ఉన్నకూతురి అందం చూసి గర్వపడాలా! వద్దా !' అని ఆలోచిస్తున్న మధురకు సంస్కృతి అడిగిన ప్రశ్న వినిపించలేదు. 'అమ్మా! ఈ బొట్టు మాచ్ అయిందా? అని. మళ్ళీ 'ఎప్పుడూ ఏదో ఆలోచనలోఉంటావు? నేను అడిగింది వినిపించిందా?' అని గట్టిగా ప్రశ్నించింది.'ఆ! వినిపించిందిలే!' అని గిరుక్కున తిరిగి గారేజ్ లోకి వెళ్ళిపోయింది. ధడాలున కారు తలుపు తీసి వెనుక సీట్లో కూర్చుంది. నాదం వచ్చి కూతురితో 'లీలా! అమ్మ ముందు సీట్లో కూర్చుటుందేమో అడుగు!' అని అన్నారు మధుర ముఖవళికలు గమనించి. మధుర విసురుగా తలతిప్పుకుంది. ఈ మధ్య కూతురే కూర్చుంటోంది. తండ్రి పక్కన. అదే సమయము తండ్రీ, కూతురు తీరికగా మాట్లడుకోటానికి. మధుర మనసంతా అల్లకల్లోలంగా ఉంది. అయోమయంగా ఉంది. మూతిముడుచుకొని ఆలోచిస్తోంది.

**మధుర మనసు:**

ఎక్కడ తప్పు జరిగింది? తనదా తప్పు? లేక తన భర్త నాదం దా? లేక ఈ సంఘుందా? ఎవరి మీద తప్పు నెట్టుదామన్నా మనస్సు ఒప్పుకోవటము లేదు. అయినా తన మనసు ఎందుకు ముకుళించుకొని పోయింది? బికినీ లు వేసుకునే వారిని చూచింది, లోతైన మెడలున్న టీ షర్టులు వేసుకొన్న వారిని చూసింది? ఇంకా ఎన్నో రకాల అసహజమైన దుస్తులు వేసుకొన్న వారిని చూచింది. మరి ఎందుకు ఇవాళ తన కూతురి పొట్ట కనిపిస్తే సహించలేక

పోతోందా? అందరికి ఆడవాళ్ళ నడుము కనిపిస్తే ఏం అనుకోవటము లేదు కానీ పొట్ట కనిపిస్తే తప్పు అనిపించిదెందుకు? తలచు కొంటేనే ఒళ్ళు కంపరమెత్తుతోంది. అసలు గాఫ్ రా గాబరా తెప్పించింది. ఎక్కడ ఊడుతుందో అని అనిపించింది. ఎప్పుడు పాంటు, చొక్కాలు వేసుకునే తన కూతురు ఇవ్వాళ ఈ దుస్తులలో కనిపిస్తే అలా అనిపించిందా?' అనుకుంటూ కణతల దగ్గర వేళ్ళతో సున్నితంగా రుద్దుకుంది. 'కాదు. కానే కాదు. నరనరాలలో తనలో జీర్ణించుకున్న సంస్కృతి. అలా అనిపింప చేసిందా? అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న కూతురికి 'సంస్కృతి' అని పేరు పెట్టింది. కానీ నాదం 'ఈ అమెరికా దేశంలో వేరే సంస్కృతి. అంటే సంస్కృతి మారింది కనుక వద్దు' అన్నాడు నాదం. మళ్లీ ఏమనుకున్నాడో 'లీలా సంస్కృతి' అని పేరు పెట్టాడు. ఇప్పుడు ఆ పేరు కాక 'శాంసు' అని కూతురు పేరు మార్చుకుంటుందిట. తనొక్కతే 'సంస్కృతి' అని పిలుస్తుంది. అలా పిలిచినప్పుడల్లా కూతురు నాలిక బయటపెట్టి వెక్కిరిస్తూంటుంది. ఇవాళ తనని అసలు 'సంస్కృతి' (కల్చరు) వెక్కిరించినట్లని పిస్తోంది.

ఈ దేశం వచ్చాక మన హిందూ కల్చరు గురించి బాగా అర్థమైంది. తెలుగు మాట్లడుతూ పండుగలు, పబ్బాలు చేస్తూ, వంటలు, వార్పులతో చీరలు, నగల తో ఐడెంటిటీ కోల్పోకుండా ఉండి కూతురికి సంస్కృతి అని పేరు పెట్టింది. అలాగే పెంచింది కూడా. ఇప్పుడు అందరూ ఆ కల్చరు పోతోందని బాధ పడుతూ దాని కోసము పాటు పడుతున్నారు. మరి తను ఆ కల్చరు పోడానికి కారకు రాలు అవుతుందా?

ఎక్కడ తప్పు జరిగింది? అసలు ఇది తప్పేనా? నిజమైన సంస్కృతి వేషంలో ఉందా? భాషలో ఉందా? భోజనంలో ఉందా? సాంఘిక ఆచార వ్యవహార్లో ఉందా? మతంలో ఉందా? హిందూ వేదాంతంలో ఉందా? సంఘంలో ఉందా ? మనిషిలో ఉందా? తనకే అర్థం కాకుండా పోయింది? అసలు ఇవన్ని కలిస్తేనే కదా సంస్కృతి. మరి సంస్కృతి ఏమైంది?

ఈ దేశం వచ్చాక తెలుగు రూపము మారిపోయింది. 'ఒక సెన్టెన్స్ కు మూడు ఇంగ్లీషు పదాలు' అని నవ్వుకుంది మధుర తన వాక్యాన్ని తలచుకొని. 'ఇండియాలోనే ఎన్నోభాషలు మాట్లాడుతున్నపుడు మరి అందులో సంస్కృతి ఉందా? అయినా తను కొద్దిగా నేర్పించింది. తెలుగు మాట్లాడినా రోజు వారీ 'తిను', 'కూర్చో' అనే చిన్న మాటలు తప్పిస్తే ఏం మాట్లాడాము?

మరి వేషము ఏ నాడో మారిపోయింది అవసరార్థము. ఆఫీసుల కెళ్ళటానికి, కొండొకచో అమెరికనులు అడిగే ప్రశ్నలకు జవాబివ్వ లేక. అయినా అసలు మనగురించి మనకు ఏమనాతెలిస్తే కదాచెప్పటానికి! పాంటు చొక్కాలు పొడుగు పెరిగితే, జుట్టు కురుచ అవటము మొదలుపెట్టింది.

'కత్తి పోయె ముల్లు వచ్చె ఢాం! ఢాం!'లాగా తెలుగు నగలు పోయి అమెరికా నగలు వచ్చాయి. 'ముల్లు పోయి సూది వచ్చె ఢాం! ఢాం!' లాగా అమెరికా నగలు అంతర్థానమయి బోసి మెడలు, ముక్కు, చెవులు, చేతులు వచ్చాయి. దాంతో పాటు నుదురు పోటీ పడి 'బొట్టు పోయె ఢాం! ఢాం!' సో! వేషం లో కల్చరుందా? ఉందా? లేదా? ఉందా? లేదా" అని పెళ్ళిపుస్తకం సినిమాలోని దివ్వవాణీ డైలాగులా అనుకుంది మధుర.

భాషలో ఉందా కల్చరు? అదేం ఆషామాషి కాదు. ఇంగ్లీషు మన జాతీయ భాష కదా ఈ అమెరికాలో. స్వజాతీయ భాష అదే హిందీ యో బూందియో మాట్లాడటము రానే రాదు మనకు. షో! (సో) ఇంగ్లీషు భాషయే షో అయింది. మబ్బు గా ఉంది అంటే తెలియదు. 'క్లౌడీ'గా ఉంది అంటే ఇట్టే అర్థం అవుతుంది. నోరు తెరిస్తే ఇంగ్లీషే కదా! భగవద్గీతలో 'మన శరీరంలోనే సౌండ్ సిస్టమ్ ఉంది. ర, వ, ల(లం) సోహం అన్నీ ఉన్నాయి అని చెప్పారు. ఇప్పుడవన్ని ఇంగ్లీషులో ర్, వ్, ల్ అని తిరగ రాయాలేమో! మరి లలితా సహస్ర నామ స్తోత్రం 'శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ' అన్నది ఇంగ్లీషులో వ్రాసుకొని ఇలా చదవాలేమో 'ష్రీ మాటా! ష్రీమ్హరాజ్నఈ, ష్రీమ్ తాషింహా షనేష్వరీ ' అని చదివి చావాలి. తరువాత విని చస్తాం' అనుకొని తన మాటలకు తనే నవ్వుకొంది మధుర. మళ్లీ ఆలోచన. మనదేశంలో ఏ భాష వస్తే అదే కల్చరు. తెలుగు కల్చరు, గుజరాతీ కల్చరు, అన్నిరకాల షో! భాషలో కల్చరు లేదు.

మరి భోజనంలో ఉందా? ఆలోచిస్తుంటే బాగానే ఉంది మరి. ప్రతీ ప్రాంతంలో పండే పంటలు, కూరలు, నూనెల తోనే ఉండేది. అక్కడ రోగాలకి అదే విరుగుడు గా ఉండేది. సరియైన భోజనము అదే. వంటకాలు కూడా సరిగా అరిగేటట్లు చేసేవారు. ఇప్పుడవన్ని పోయాయి. తోచినది చేయటము. చేతికందిన వాటితోనే చేయటము. కొండొకచో డబ్బుతో ముడివేయటము. ఈ దేశము వచ్చాక ఫ్రష్ వి తింటే ఖరీదని ఫ్రోజెన్ వి తినటము. అయినా పాస్టాలు, శాండ్ విచ్ లు తినటమే కదా! అసలు రోగము వస్తుందన్న భయముతోకొంత, శరీరము చీపురుపుల్లలా లేక రీఫిల్ లా ...పైనుంచి కింద దాకా వంపుసొంపులు లేకుండా ఒకేలా... ఉండాలన్నాఆశతో కొంత, వెధవ చాకిరీ యని తేలిక భోజనాలే కదా! మరి భోజనంలో కల్చరు లేదు కదా?

సాంఘిక సాంప్రదాయ ఆచార వ్యవహారాలా? ఇవన్నీ ఇప్పుడు కొత్త 'షో'లు. పొలిటికల్ పార్టీలు. పండగలు, పబ్బాలు అవే. బీదబిక్కి అన్నదానాలు పోయి ఆడంబరపు ఆర్భాటాలు. పైగా మోడరన్ డాన్సులు.

కుటుంబ ఆచారాలన్ని కాలానికి ఆహుతి అయిపోతున్నాయి. కల్చరు లీలగా కనుమరుగవుతోంది.

మతంలో ఉందా? ఆ మతం గుళ్ళల్లోనే ఉంటుంది కానీ బయటికి రాదు. ఆ పూజలు శని, ఆదివారాలతో సర్దుకుంటాయి. అప్పుడప్పుడు సత్సంగాలు న్నా అవీ పైచేయి కోసము తాపత్రయము, డొనేషన్లు ... పబ్బం గడుపుకోటానికే గానీ భక్తి, శ్రద్ధలు ఒకరికో, ఇద్దరికో ఉంటాయి.

ఇక పోనీ వేదాల్లోనో, ఉపనిషత్తుల్లో, పురాణాల్లో ఉన్నాయా అంటే అవి వచ్చిన వారు లేరు, వినేవారూ లేరు, చెప్పేవారు లేరు. చూడడానికి మచ్చుక్కి ఒక గ్రంథము కనిపించదు. అప్పుడప్పుడు ఒకవైపు మనువుని తిడుతూ, ఇంకో వైపు ఆడదాన్ని గుప్పెట్లో పెట్టుకొని మనువుని అనుసరించే మగవాళ్ళే ఎక్కువ. ఏ నాడో, ఒక వంద సంవత్సరాల క్రితమే, సంధ్య వార్చటము మానేసి పిలక కత్తిరించి, పాంటు , చొక్కా వేసుకున్న మగవాడు ఇంకా కల్చరు అంతా ఆడవాళ్ళ చీరెల్లోను, నగలలోను, వాలుజడలో ఉంచుదామన్న తాపత్రయము ఎంత హాస్యాస్పదంగా ఉందో?

మరి మనిషిలో ఉందా ? మనిషి మనుగడకు, ఆతని వ్యక్తిత్వపు ఉన్నతికే కుటుంబ, సంఘ సాంప్రదాయ ఆచార వ్యవహారాలు ఏర్పరిచారు. కానీ వ్యక్తిత్వము ఎదిగిన కొలదీ వెర్రితలలు వేస్తున్నాడు మనిషి.' అలా అనుకొని ఉలిక్కిపడింది మధుర. ఎవరో వెన్ను తట్టినట్లని పించింది. 'ఈ సంఘం లో తన పాత్ర ఎంత?'' అని. 'నిజమే! తను కాలానుగుణంగా మారుతూ తనకు తోచినంత సంస్కృతి కూతురికి నేర్పించింది. కానీ ఈ రోజు ఎందుకిలా బాధపడుతోంది,' అని అనుకుంటూ తల పట్టుకుంది. ముందు అద్దం లోంచి చూసిన నాదంగారు భార్యను చూస్తూ 'ఏమిటి ఆలోచిస్తున్నావు?' అని మధురని అడిగారు. 'ఆ! సంస్కృతి ఎక్కడుంటుంది?' అని ఆలోచిస్తున్నాను' అనిజవాబిచ్చింది మధుర. స్కూలు కు వెళ్ళబోతున్న కూతురి గురించి అడుగుతోంది అనుకొని 'దానికి ఇంకొంచెం టైముఉన్నదిగా!' అని అన్నారు నాదం గారు.

'అబ్బ! నేనన్నది మన కల్చరు గురించి.' అని కొంచెం విసుగ్గా అన్నది. 'కల్చరు ఎక్కడో ఎందుకుంటుంది. మనిషి మనసులో ఉంటుంది!' అని జవాబిచ్చారు. మధుర ఆయన వైపు కోపంగా చూస్తూ, 'మనిషి స్వార్ధంతో తన బాగోగులు చూసుకోటానికే తాపత్రయ పడుతున్నాడు కానీ సంస్కృతీ, సంస్కారము..' అని అంటూంటే 'అవి మనసులో గుప్తంగా ఉండి సమయము వచ్చినపుడు, అవసరమైనపుడు అవే బయటికి వస్తాయి' అని పూర్తిచేశారు.

ఇంతలో సంస్కృతి వెనక్కి చూస్తూ 'అమ్మా! ఇవాళ సరస్వతీ అంటీ పార్టీకి వస్తున్నారా?' అని మధురని అడిగింది. 'పొద్దున ఒంట్లో బాగా లేదన్నారు. తరువాత ఎన్నిసార్లు ఫోను చేసినా తియ్యలేదు' అని జవాబిచ్చి వెనక్కి జారగిలబడి కూర్చుంది.

'పాపం! సరస్వతీ గారికి ముగ్గురు పిల్లలున్నా ఒంటరిదయి పోయింది. ఆవిడకి బాగోగులు చూసే వాళ్లే లేరు. వాళ్ళ పిల్లల కిబ్బందని ఆవిడ వాళ్ళదగ్గరికి వెళ్ళకుండా ఇక్కడే ఉండి పోయింది. ఆరోగ్యంగా ఉన్న నాళ్ళు ఆవిడ వాళ్ళకి చాకిరీ చేసింది. ఇప్పుడు వాలంటీర్లు, నర్సుల మీద, ఛారిటీ సంస్థల మీద బతుకుతోంది. ఎంత డబ్బున్నా ఏం ప్రయోజనము. ఆవిడ భర్త ఉన్ననాళ్ళు అందరూ ఆవిడ చుట్టూ తిరిగేరు. ఎప్పుడో కానీ అందరూ పలకరించరు. పోనీండి! పాపం. పార్టీలకైనా పిలుస్తున్నారు' అని అన్నది మధుర ఎవరిని ఉద్దేశించకుండా.

ఇంతలో కారు పార్టీ హాలుకు చేరింది. కారు పార్కు చేసి ముగ్గురూ లోపలికి వెళ్ళారు. పార్టీ హడావుడిలో పడిపోయారు. మధుర ఆలోచనలకు అంతరాయము కలిగిస్తూ గారేజ్ డోర్ తెరుచుకుంది. పరుగున హాలు తలుపు తెరచింది. నాదం గారు ఒక్కరే లోపలికి వస్తున్నారు. 'సంస్కృతేది? ఎక్కడకు వెళ్ళావు ఇంత పొద్దున్నే? అని ప్రశ్నలు గుప్పించేసింది.

నాదం లోపలికి వచ్చి 'సరస్వతి గారు హాస్పిటల్ లో ఉన్నారు. డాక్టర్లు అంతా బాగానే ఉందన్నారు. సాయంత్రము ఇంటికి పంపిస్తామన్నారు' అని ఆయన చెప్పారు. 'సంస్కృతి రాత్రంతా ఇంటికి రాలేదు. నా కేదో భయంగా ఉందండీ' అని మధుర అంటుండగా ఫోను మ్రోగింది.

**మధుర నాదం:**

'అది సంస్కృతే 'అని ఆనందంగా రిసీవరు తీసింది. 'అమ్మా! సరస్వతి ఆంటీని ఇంటికి ఇంకో గంటలో పంపిస్తున్నారుట. నువ్వు అక్కడకు వచ్చేయి' అని చెప్పింది. 'నీ కెలా తెలుసుఆవిడ గురించి?' అని అడిగింది మధుర. 'నేను రాత్రంతా హాస్పిటల్లో ఉన్నాను. నేను పార్టీ మొదలు కాకుండానే నా ఫ్రెండు రమ కారులో ఆవిడ ఇంటికి వెళ్ళాను. తరువాత 911 పిలిచి ఏమర్జన్సీ లో చేర్పించాను. నువ్వు వాళ్ళింటికి వచ్చేయి' అని గబగబ చెప్పి 'అమ్మా! ఇంకో విషయం. నువ్వు నాన్న నాకు అపార్ట్ మెంటు వెదక క్కరలేదు. నేను సరస్వతీ ఆంటీ వాళ్ళింట్లోనే ఉండి స్కూలుకు వెడతాను. నేను ఆంటీకు హెల్ప్ చేస్తాను' అని చెప్పింది సంస్కృతి. మధుర మనస్సు క్షణం సంభ్రమాశ్చర్యాలతో నిండిపోయింది. జవాబిచ్చేలోపే ఫోను పెట్టేసిన చప్పుడు వినిపించింది. ముకుళించిన మనస్సు విప్పారింది. 'మధురనాదం వినిపించిందండీ ... సంస్కృతి' అన్న మధుర మాటలకు నాదం గారు అన్నారు "అదే **సంస్కృతి! మానవ సంస్కృతి.** మన కల్చరు యొక్క మధుర నాదం.''

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**<u>Our Services Include</u>**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**

**Emergencies seen promptly**

Convenient Hours

Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

AMERICAN EXPRESS Travel Services Representative

# Shanthi Travel, Inc.

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

**SATYAM SRIKONDA, PRESIDENT**

Authorized ticket agent for all major airlines to India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office - part of American Express Travel Network of 1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time